PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 160 | 16 బుధవారం సెప్టెంబర్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari



## నిరుద్యోగుల అవకాశాలపై సాక్షి విషం చిమ్ముతోంది

- ఉద్యోగాలు ఇవ్వడం మా విధానం.. ఉద్యోగాలకు అడ్డుపడటం వైసీపీ విధానం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**అమరావతి, సెప్టెంబర్ 15 (ప్రజా సీమ) ::**

నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వస్తుంటే చూసి ఓర్వలేక, వారి అవకాశాలపై కూడా విషం చిమ్మే స్థాయికి వైసీపీ, దాని కరపత్రం 'సాక్షి' దిగజారాయని రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క వెటర్నరీ డాక్టర్ పోస్టును కూడా భర్తీ చేయకుండా నిరుద్యోగులను రోడ్లపై తిప్పిన వారు, కూటమి ప్రభు త్వం 160 పోస్టుల భర్తీకి ముం దుకొస్తే ఇప్పుడు నీతులు చెబుతు న్నారని ధ్వజమెత్తారు. ఉద్యోగం ఇవ్వరు... ఇచ్చేవారిని ఇవ్వనివ్వరు...

...మిగతా 2 లో...

### దేశం నుంచి ఆశించడమే కాదు..

# సేవ్ చేయండి

- జెన్ జెడ్, జెన్ ఆల్ఫాకు నిర్మల సీతారామన్
- దేశం కోసం ఏం చేయగలరో యువత ఆలోచించాలన్న నిర్మలా సీతారామన్
- యువత నాయకత్వం చేపట్టి దేశానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్న కేంద్రమంత్రి
- ప్రపంచ అనిశ్చితిలోనూ భారత్ 7.8 శాతం వృద్ధి సాధించిందని వ్యాఖ్య
- తమిళనాడులో గ్లోబల్ కంపెనీలతో ఉపాధి అవకాశాలు పుష్కలమన్న మంత్రి



దేశం నుంచి మనం ఏం ఆశించాలనే దానికంటే, దేశానికి మనం ఏం చేయ గలమనే అంశంపైనే యువత ప్రధానంగా దృష్టి సారించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పిలుపునిచ్చారు. యువత ఆకాంక్షలను వినడానికి దేశం సిద్ధంగా ఉందని, అయితే అదే సమయంలో వారు తమ పౌర బాధ్యతలను కూడా చిత్తశుద్ధితో నిర్వర్తించాలని ఆమె సూచించారు. మంగళవారం చెన్నైలోని డాక్టర్ ఎంజీఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 36వ స్నాతకోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

...మిగతా 2 లో...



# 2029 నాటికి అర్హులందరికీ సొంతిల్లు..

### గృహ నిర్మాణ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష

- 2027 మార్చి నాటికి 5.52 లక్షల గృహాలు పూర్తి చేయాలని సీఎం ఆదేశం
- ఉచిత ఇళ్ల స్థలాల కోసం పారదర్శక విధానం అమలు చేయాలని సూచన
- కేంద్ర సహకారంతో రాష్ట్రంలో పారిశ్రామిక టౌన్‌షిప్‌ల ఏర్పాటుకు ప్రణాళిక
- కుప్పం నియోజకవర్గంలో సంతృప్త స్థాయిలో ఇళ్ల నిర్మాణం చేపట్టాలని నిర్దేశం

### రాజకీయ ప్రేరేపిత చర్యలకు

# కోచింగ్ కేంద్రాలు వేదికలు కావొద్దు

**జీవో నెంబరు 9 మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు అధికారులకు ఆదేశాలు జారీ చేసిన సీఎం చంద్రబాబు**



**అమరావతి, సెప్టెంబరు 15 (ప్రజా సీమ) ::**

రాష్ట్రంలోని కొన్ని ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు నిబంధనల ఉల్లంఘనకు పాల్పడుతున్నట్టు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. రాజకీయాలకు, రాజకీయ కుట్రలకు ఈ ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు వేదిక కాకూడదని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలతో ఈ అంశంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రభుత్వంపై బురద జల్లేందుకు కొందరు ఈ ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై ఒత్తిడి తెస్తున్నట్టు గుర్తించారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. నిబంధనలకు వ్యతిరేకంగా కొన్ని కోచింగ్ సెంటర్లు వ్యవహరిస్తున్న తీరుపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దురుద్దేశ పూర్వకంగా కొన్ని ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు తమ వద్ద పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులపై ఒత్తిడి తెచ్చి ఈ తరహా ఆందోళనలకు, నిరసనలకు పాల్పడేలా చేస్తున్నట్టు అధికారులు వివరించారు. పోటీ పరీక్షలకు సిద్ధం చేయాల్సిన అభ్యర్థులను రాజకీయ ప్రేరేపిత నిరసనలు, ఆందోళనలకు వినియోగిస్తున్నట్టు తెలిపారు. తమ స్వార్ధ ప్రయోజనాల కోసమే కొన్ని ప్రైవేటు కోచింగ్ సంస్థల యజమానులు దురుద్దేశంతో అభ్యర్థులను నిరసనలకు, ఆందోళనల కోసం ప్రోత్సహించినట్టు తేలిందన్నారు. ఈ అంశాలపై దృష్టి సారించిన సీఎం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించటంపై చర్యలు తీసుకోవాలని సూచనలు జారీ చేశారు. ప్రైవేటు కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా అభ్యర్థులను రాజకీయ కుట్రల్లో భాగస్వాములను చేస్తే సహించబోమని ప్రభుత్వం స్పష్టం చేసింది. వివిధ పోటీ పరీక్షలకు అభ్యర్థులను సిద్ధం చేయాల్సిన ఈ కోచింగ్ కేంద్రాలు కొందరు అభ్యర్థులను రాజకీయ పరమైన ఆందోళనలు, నిరసనల్లో పాల్గొనేలా ప్రేరేపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు.

# పరస్పర సున్నితత్వం పాటించాలి..!

- జిన్‌పింగ్‌తో భేటీలో భారత్ ఆందోళనలు ప్రస్తావించిన ప్రధాని మోదీ
- బ్రిక్స్ సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రధాని మోదీ భేటీ
- పరస్పర గౌరవం, ప్రయోజనం, సున్నితత్వం అవసరమని మోదీ స్పష్టీకరణ
- భారత్ ఆందోళనలను జిన్‌పింగ్ దృష్టికి తీసుకెళ్లిన ప్రధానమంత్రి
- శత్రువులుగా కాదు, భాగస్వాములుగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు చైనా వెల్లడి



న్యూఢిల్లీలో జరుగుతున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాలు పరస్పరం ఆందోళనలను అర్థం చేసుకుని, సున్నితత్వంతో వ్యవహ రించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ ఉద్ఘాటించినట్లు భారత విదేశాంగ శాఖ (ఎంఈఏ) వెల్లడించింది. ఈ భేటీకి సంబంధించిన వివరాలను విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మంగళవారం మీడియాకు వివరించారు. "పరస్పర గౌరవం, పరస్పర ప్రయోజనం, పరస్పర సున్నితత్వం" అనే మూడు ప్రధాన సూత్రాల ప్రాతిపదికన ద్వైపాక్షిక సంబంధాలు ముందుకు సాగాలని ప్రధాని మోదీ చైనా అధ్యక్షుడికి స్పష్టం చేశారని ఆయన తెలిపారు. భారత్‌కు ఉన్న కీలక ఆందోళనలను కూడా ఈ సందర్భంగా ప్రధాని ప్రస్తావించినట్లు జైస్వాల్ పేర్కొన్నారు. మరోవైపు, ఈ సమావేశంపై చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ స్పందిస్తూ, ఇరు దేశాలు పరస్పరం శత్రువులు కాదని, భాగస్వాములుగా కొనసాగాలనే ఏకాభిప్రాయానికి వచ్చాయని తెలిపారు.

...మిగతా 2 లో...



## ట్రంప్ కూడా మా కాంగ్రెస్ హామీలనే కాపీ కొడుతున్నారు: డీకే శివకుమార్

- తమ ప్రభుత్వ గ్యారెంటీ పథకాలు సక్సెస్ అయ్యాయన్న డీకే శివకుమార్
- కర్ణాటక మోడల్ ను రాజస్థాన్, బీహార్ వంటి రాష్ట్రాలు అనుసరించాయన్న సీఎం
- ఇప్పుడు ట్రంప్ కూడా తమ తరహా హామీలు ఇస్తున్నారని వ్యాఖ్య

కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ గ్యారెంటీ పథకాలు అంతర్జాతీయ స్థాయిలో తమ పథ కాలనే కాపీ కొడుతున్నారని కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వ్యాఖ్యా నించారు. బెంగళూరులో విలేకరులతో మాట్లాడిన ఆయన, తమ ప్రభుత్వ గ్యారెంటీ పథకాలు బ్లాక్‌బస్టర్ విజయం సాధించాయని అన్నారు.

### ప్రైవేటు కోచింగ్ సెంటర్లపై చంద్రబాబు సీరియస్..

# కఠిన చర్యలకు ఆదేశం

- రాజకీయ ప్రయోజనాల కోసమేనని ప్రభుత్వ నిర్ధారణ
- జీవో నెం.9 నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని వెల్లడి
- రాజకీయ కుట్రల్లో భాగస్వాములను చేస్తే సహించేది లేదని స్పష్టీకరణ

- ప్రభుత్వంపై బురద జల్లేందుకు అభ్యర్థులను రెచ్చగొడుతున్నాయని కోచింగ్ సెంటర్లపై ఆరోపణ



పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులను ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెచ్చగొడుతున్న ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అధికారులను ఆదేశి ంచారు. ప్రభుత్వంపై బురదజల్లే లక్ష్యంతో విద్యార్థులనుమేరకు నిబంధనలకు విరు ద్ధంగా వ్యవహరించే సంస్థలపై చట్టప్రకారం ముందుకెళ్లాలని స్పష్టం చేశారు. కొన్ని ప్రైవేటు కోచింగ్ కేంద్రాలయోజనాల కోసం అభ్యర్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. పోటీ పరీక్షల కోసం తమ వద్ద శిక్షణ పొందుతున్న యువతపై ఒత్తిడి తెచ్చి, వారిని రాజకీయ ప్రేరేపిత నిరసనలు, ధర్నాలలో పాల్గొనేలా చేస్తున్నట్లు తేలిందని అధికారులు పేర్కొన్నారు. దురుద్దేశంతోనే అభ్యర్థులను ఈ ఆందోళనల వైపు మళ్లిస్తున్నారని ముఖ్యమంత్రికి వివరించారు.

...మిగతా 2 లో...

# ఏపీ నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

## గరిష్ఠ వయోపరిమితి పెంపు

- ఏపీలో ప్రభుత్వ ఉద్యోగాలకు పెరిగిన వయోపరిమితి
- నాన్-యూనిఫాం పోస్టులకు 34 నుంచి 44 ఏళ్లకు పెంపు
- 2027 సెప్టెంబర్ 30 వరకు నోటిఫికేషన్లకు వర్తించనున్న సడలింపు
- పోలీస్, ఫారెస్ట్ వంటి యూనిఫాం పోస్టులకు వర్తించని ఈ పెంపు

ఏపీలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం లక్షలాది మంది నిరుద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న వయోపరిమితి పెంపుపై చంద్రబాబు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో నాన్-యూనిఫాం ప్రభుత్వ ఉద్యోగాల ప్రత్యక్ష నియామకాలకు గరిష్ఠ వయోపరిమితిని 10 సంవత్సరాలు పెంచుతూ ఉత్తరుఏళ్లుగా ఉన్న గరిష్ఠ వయోపరిమితి 44 ఏళ్లకు పెరిగింది. ఏపీపీఎస్సీతో పాటు ఇతర ప్రభుత్వ సంస్థలు చేపట్టే నియామకాలకు ఈ పెంపు వర్తిస్తుంది. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. ఈ పదేళ్ల అదనపు వయోపరిమితి సడలింపు 2027 సెప్టెంబర్ 30వ తేదీ వరకు విడుదల చేసే ఉద్యోగ నోటిఫికేషన్లకు మాత్రమే అమల్లో ఉంటుంది. అంటే..




...మిగతా 2 లో...



## మనం ఇంకా సిద్ధం కాలేదు.. ఏఐ అభివృద్ధి వేగాన్ని తగ్గించాలి: బిల్ గేట్స్ అనూహ్య వ్యాఖ్యలు

- ఏఐ వృద్ధి నియంత్రణ అవసరమని పిలుపునిచ్చిన బిల్ గేట్స్
- ఇంతటి భారీ మార్పుకు మనం సిద్ధంగా లేమని వ్యాఖ్య
- సైబర్ దాడుల ముప్పు పొంచి ఉందని హెచ్చరిక

టెక్నాలజీ రంగంలో ఎల్లప్పుడూ అగ్రగామిగా నిలిచే మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అభివృద్ధిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

# ప్రైవేటు కోచింగ్ సెంటర్లపై చంద్రబాబు సీరియస్.. కఠిన చర్యలకు ఆదేశం

మొదటిపేజీ తరువాయి

వాస్తవానికి, ఆంధ్రప్రదేశ్ కోచింగ్ సంస్థల నియంత్రణ నిబంధనలు 2026, జీవో నెంబర్ 9 ప్రకారం ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు నిర్దేశిత మార్గదర్శకాలకు లోబడి పనిచేయాల్సి ఉంటుంది. అయితే, ఈ నిబంధనలను పక్కనపెట్టి కొన్ని సంస్థలు రాజకీయ కార్యకలాపాలు నడుపుతున్నాయని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో, అభ్యర్థులను రాజకీయ కుట్రల్లోకి లాగాలని చూస్తే కఠిన పరిణామాలు తప్పవని ప్రభుత్వం హెచ్చరించింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ఏ కోచింగ్ సెంటర్‌పైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంలో వెనుకాడేది లేదని స్పష్టం చేసింది.

# పరస్పర సున్నితత్వం పాటించాలి..!

మొదటిపేజీ తరువాయి

ఈ భేటీలో కుదిరిన అత్యంత కీలకమైన అంశం ఇదేనని ఆయన అభివర్ణించారు. సరిహద్దుల్లో శాంతి, సుస్థిరతలను కాపాడేందుకు ఇరువురు నేతలు అంగీకరించినట్లు ఆయన వెల్లడించారు.భారత్.. చైనాకు శత్రువు కాదని, ఒక భాగస్వామి అని ప్రధాని మోదీ పేర్కొన్నట్లు చైనా మీడియా కథనాలు వెల్లడించాయి. చైనాతో తమ విధానం ఏ ఇతర దేశం ప్రభావంతోనూ ముడిపడి ఉండదని మోదీ స్పష్టం చేసినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. కాగా, 2027లో బ్రిక్స్ కూటమికి చైనా అధ్యక్షత వహించనుంది.

# సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా జరపాలి

## -తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన మంథని భారతీయ జనతా పార్టీ నాయకులు

మంథని ప్రతినిధి, రాజముద్ర , సెప్టెంబర్ 15:

సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా జరపాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేసింది. తెలంగాణ రాష్ట్ర బిజెపి శాఖ పిలుపుమేరకు మంగళవారం మంథని మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ సప్త సంకల్పాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతి పత్రం తాసిల్దార్ కు సమర్పించారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుతామని నమ్మబలికి తెలంగాణ ప్రజానీకాన్ని మోసగించి ప్రతి సంవత్సరం విస్మరించడం జరిగింది దానికి గాను భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం దృష్టికి తెలంగాణ సప్త సంకల్పాలను తీసుకురావడం జరిగిందన్నారు.సెప్టెంబర్ 17న అధికార తెలంగాణ విమోచన దినోత్సవం ప్రతి సంవత్సరం జరపాలన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టాచ్యూ ఆఫ్ లిబరేషన్ తెలంగాణ హైదరాబాద్ విమోచనలో కీలక పాత్ర పోషించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ భారీ స్టాచ్యూ ఆఫ్ లిబరేషన్ తెలంగాణలో నిర్మించాలన్నారు. హైదరాబాద్ తెలంగాణ విమోచన మ్యూజియం అంతర్జాతీయ ప్రమాణాలతో హైదరాబాద్ కేంద్రాల్లో ఏర్పాటు చేయాలన్నారు.ప్రతి జిల్లా కేంద్రంలో తెలంగాణ విమోచన స్ఫూర్తి కేంద్రం ఏర్పాటు చేయాలి అమరవీరుల చరిత్రను స్థానిక వీరుల చరిత్రను జరిగిన పోరాటాలను నమోదు చేసి భవితరాలకు అందించాలన్నారు. పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ విమోచన చరిత్ర అజ్ఞాతవీరుల అధికారిక జాబితా నిజాం నిరంకుశ పాలన రజాకారుల దురాగతాలు జమీందారీ జాకిర్దారి దోపిడి ప్రజా పోరాటం ఆపరేషన్ పోలో చరిత్రను పాఠశాల కళాశాల పాఠ్య పుస్తకాల్లో చేర్చాలన్నారు. రజాకార్ల దురాగతాలకు గురైన గ్రామాల్లో విమోచన స్మారక స్తూపాలు ఏర్పాటు చేయాలని, తెలంగాణ విమోచన పర్యాటక సర్క్యూట్ అభివృద్ధి చేయాలన్నారు. ఈ సప్త సంకల్పాలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు మండల పరిధిలో సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోగోజు శ్రీనివాస్, పట్టణ మాజీ అధ్యక్షులు బూడిద తిరుపతి, సీనియర్ నాయకులు రాపర్తి సంతోష్ , నారమల్ల కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, ఎడ్ల సాగర్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు గుడ్ల గురువేశ్ తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ నిరుద్యోగులకు గుడ్ న్యూస్.. గరిష్ఠ వయోపరిమితి పెంపు

మొదటిపేజీ తరువాయి

దాదాపు ఏడాది పాటు చేపట్టే నాన్-యూనిఫాం పోస్టుల భర్తీకి ఈ అవకాశం అందుబాటులో ఉండనుంది. అయితే, యూనిఫాం సర్వీసులకు మాత్రం సాధారణ కేటగిరీలో కేవలం రెండేళ్ల పాటు వయోపరిమితిని పెంచినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఇప్పటికే 'ఆంధ్రప్రదేశ్ స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్-1996' ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వంటి రిజర్వేషన్ కేటగిరీలకు ప్రస్తుతం అమలులో ఉన్న వయోపరిమితి సడలింపులు యథావిధిగా కొనసాగుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. అంటే.. పెంచిన 44 ఏళ్ల గరిష్ఠ పరిమితికి అదనంగా ఈ వర్గాలకు రిజర్వేషన్ల ప్రకారం మరో ఐదేళ్ల సడలింపు వర్తిస్తుంది.అయితే, ఈ వయోపరిమితి పెంపు అన్ని ఉద్యోగాలకు వర్తించదని ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. పోలీస్, ఎక్సైజ్, ఫైర్, జైళ్లు, అటవీ, రవాణా శాఖలకు చెందిన యూనిఫాం పోస్టులకు, నిర్దిష్ట భౌతిక ప్రమాణాలు తప్పనిసరి అయిన ఉద్యోగాలకు ఈ 10 ఏళ్ల సడలింపు వర్తించదు. అభ్యర్థులు ఆయా ఉద్యోగ ప్రకటనలలో పేర్కొన్న నిబంధనలను జాగ్రత్తగా పరిశీలించాలని అధికారులు సూచించారు.గత కొంతకాలంగా ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు లేకపోవడంతో వయసు మీరుతోందని ఆందోళన చెందుతున్న నిరుద్యోగ యువత, వయోపరిమితిని పెంచాలని సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌లకు పలు సందర్భాల్లో విజ్ఞప్తి చేశారు. వారి అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, అధికారులతో చర్చించి ఈ సానుకూల నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ నిర్ణయంతో నిరుద్యోగ యువతలో హర్షం వ్యక్తమవుతోంది. తమ విన్నపాన్ని మన్నించినందుకు వారు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# మనం ఇంకా సిద్ధం కాలేదు.. ఏఐ అభివృద్ధి వేగాన్ని తగ్గించాలి: బిల్ గేట్స్ అనూహ్య వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

'ఏఐ' పురోగతి వేగాన్ని కొంతమేర తగ్గించాల్సిన అవసరం ఉందని, ఈ సాంకేతికత తీసుకురాబోయే భారీ మార్పులను ఎదుర్కొనేందుకు ప్రపంచం ఇంకా సిద్ధంగా లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఆయన ఈ కీలక అంశాలను పంచుకున్నారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది గతంలోని పర్సనల్ కంప్యూటర్లు లేదా ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణల కంటే భిన్నమైనదని, ఇది సమాజంలో లోతైన మార్పులకు కారణమవుతుందని బిల్ గేట్స్ వివరించారు. "ఇంత వేగవంతమైన, విస్తృతమైన మార్పులకు మనం ఇంకా సంసిద్ధం కాలేదు. నిరంతరం ఆవిష్కరణలను ప్రోత్సహించే నేనే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆశ్చర్యంగా అనిపించవచ్చు" అని ఆయన పేర్కొన్నారు. సమీప భవిష్యత్తులో ఏఐ ఆధారిత సైబర్ దాడుల రూపంలో పెను ముప్పు పొంచి ఉందని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలోనే, స్వయంప్రతిపత్తి కలిగిన ఏఐ మోడల్స్ నియంత్రణ కోల్పోయినట్లు వార్తలు వచ్చిన 'హగ్గింగ్ ఫేస్ ఘటన'ను ఆయన ప్రస్తావించారు.ఇటీవల టెస్లా అధినేత ఎలాన్ మస్క్, ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ వంటి టెక్ దిగ్గజాలు సైతం ఏఐ అభివృద్ధి వేగం పట్ల ఇటువంటి ఆందోళనలనే వ్యక్తం చేశారు. ఇప్పుడు బిల్ గేట్స్ కూడా వారి వాదనతో ఏకీభవించడం ప్రాధాన్యత సంతరించుకుంది.మరోవైపు, ఏఐ వల్ల అనేక ప్రయోజనాలు కూడా ఉన్నాయని గేట్స్ ఫౌండేషన్ విశ్వసిస్తోంది. తమ 'గోల్‌కీపర్స్ రిపోర్ట్'లో పేర్కొన్నట్లుగా, ఏఐని సరైన మార్గంలో నడిపిస్తే, అది సామాజిక సమానత్వాన్ని పెంపొందించే శక్తివంతమైన సాధనంగా మారుతుందని వెల్లడించింది. ఈ దిశగా, సమానత్వంతో కూడిన ఏఐ అభివృద్ధి కోసం తమ ఫౌండేషన్ 1 బిలియన్ డాలర్లను కేటాయించినట్లు స్పష్టం చేసింది.

# రాజకీయ ప్రేరేపిత చర్యలకు కోచింగ్ కేంద్రాలు వేదికలు కావొద్దు

మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ కోచింగ్ సంస్థల నియంత్రణా నిబంధనలు 2026 ప్రకారం ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు జీవో నెంబర్ 9 లోని మార్గదర్శకాలకు అనుగుణంగా నడచుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనికి విరుద్ధంగా వ్యవహరించిన ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఈమేరకు క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు మార్గదర్శకాలను పాటించేలా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అటు అభ్యర్థులు కూడా ఎలాంటి ఒత్తిళ్లకూ లోను కాకుండా తమ భవిష్యత్తుపై, పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని ప్రభుత్వం పేర్కొంది. ఈ వ్యవహారంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని సూచనలు జారీ చేసింది.

# ట్రంప్ కూడా మా కాంగ్రెస్ హామీలనే కాపీ కొడుతున్నారు: డీకే శివకుమార్

మొదటిపేజీ తరువాయి

నవంబర్‌లో జరిగే అమెరికా మిడ్‌టర్మ్ ఎన్నికల్లో రిపబ్లికన్లు గెలిచి కాంగ్రెస్‌లోని ప్రతినిధుల సభ, సెనెట్‌లపై ఆధిపత్యం సాధిస్తే ప్రతి వయోజన అమెరికన్‌కు 5,000 డాలర్ల చొప్పున 'డివిడెండ్' ఇస్తామని ట్రంప్ ప్రకటించడాన్ని డీకే శివకుమార్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. గతంలో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్ వంటి రాష్ట్రాలు తమ కర్ణాటక మోడల్‌ను అనుసరించాయని, ఇప్పుడు ప్రపంచంలోనే అగ్రరాజ్యమైన అమెరికా అధ్యక్షుడు కూడా ఓటర్లను ఆకట్టుకునేందుకు ఇదే తరహా సంక్షేమ హామీలను ఇస్తున్నారని పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ సిద్ధాంతాలకు, భారత రాజ్యాంగ విలువలకు దక్కిన అంతర్జాతీయ గుర్తింపు అని ఆయన అభివర్ణించారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి ఏడుగురు అరెస్ట్

(ప్రజా సీమ) :

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని రామభద్రని పల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పెగడపల్లి పోలీసులు మంగళవారం దాడి చేసి, మూడు కార్డుల సిస్టంతో పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.41,250 నగదుతో పాటు, 7 మొబైల్ ఫోన్లను, 7 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పేకాట, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# 2029 నాటికి అర్హులందరికీ సొంతిల్లు..

## గృహ నిర్మాణ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి 2029 నాటికి సురక్షితమైన, శాశ్వతమైన గృహాన్ని అందించడమే లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 'హౌసింగ్ ఫర్ ఆల్' కార్యక్రమాన్ని సాచురేషన్ విధానంలో అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా 2027 మార్చి నాటికి 5.52 లక్షల ఇళ్లను పూర్తి చేయాలని గడువు నిర్దేశించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖపై ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథితో పాటు ఆ శాఖ, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ్), పీఎం జన్ మన్ వంటి వివిధ పథకాల కింద చేపట్టాల్సిన ఇళ్ల నిర్మాణ పనులను వచ్చే నెలలోగా గ్రౌండింగ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పట్టణ ప్రాంతాల్లో 1.5 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. డిసెంబరు 2026 నాటికి 2.05 లక్షల ఇళ్లు, 2027 మార్చి నాటికి మరో 2.74 లక్షల ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారుల గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో పీఎంఏవై 1.0, 2.0, పీఎం జన్ మన్ పథకాల కింద మొత్తం 18.72 లక్షల ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 13.20 లక్షలు పూర్తయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ పరిధిలో 16.11 లక్షల ఇళ్లకు గాను 11.31 లక్షలు, ఏపీ టిడ్కో పరిధిలో 2.61 లక్షల ఇళ్లకు గాను 1.88 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు.ఉచిత ఇళ్ల స్థలాలపై ప్రత్యేక కార్యాచరణఇంటి స్థలం లేని అర్హులైన కుటుంబాలను కచ్చితంగా గుర్తించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఆవాస్ ప్లస్, హౌసింగ్, రెవెన్యూ శాఖలతో పాటు ఆర్టీజీఎస్ నుంచి డేటాను అనుసంధానం చేసి, డూప్లికేషన్ లేకుండా లబ్ధిదారులను గుర్తించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో ప్రాథమిక జాబితాలు ప్రచురించి, అభ్యంతరాలు స్వీకరించి, పారదర్శకంగా పరిష్కరించిన తర్వాతే తుది జాబితాలను ఖరారు చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ఉన్న లేఅవుట్లలో నిర్మాణాలు చేపట్టని భూమిని అవసరాన్ని బట్టి 2 లేదా 3 సెంట్ల ప్లాట్లుగా పునర్వ్యవస్థీకరించాలని నిర్దేశించారు. కుప్పం నియోజకవర్గంలో సాచురేషన్ విధానంలో గృహ నిర్మాణం చేపట్టాలని ప్రత్యేకంగా ఆదేశించారు. పారిశ్రామిక టౌన్‌షిప్‌ల ఏర్పాటుకు ప్రణాళిక రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలను పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో పారిశ్రామిక టౌన్‌షిప్‌లను నిర్మించే అంశంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి గృహ నిర్మాణ శాఖను ఆదేశించారు. శ్రీసిటీ సహా ఇతర పారిశ్రామిక ప్రాంతాల్లో ఈ టౌన్‌షిప్‌ల ఏర్పాటు ద్వారా ఆర్థిక లావాదేవీలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం ఏపీ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ (ఏపీఐఐసీ)తో సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. 2027 డిసెంబరు నాటికి మరో 75 వేల కొత్త గృహాలు మంజూరయ్యేలా, 1.5 లక్షల ఇళ్లను పైప్‌లైన్‌లో ఉంచేలా చూడాలని, ఇందుకు అవసరమైన నిధుల కోసం కేంద్ర గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి శాఖలతో సమన్వయం చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.

# దేశం నుంచి ఆశించడమే కాదు.. సేవ్ చేయండి

మొదటిపేజీ తరువాయి

"యువత నాయకత్వం బాధ్యతలు చేపట్టాలి. దేశ హితానికే ప్రథమ ప్రాధాన్యతనివ్వాలి. దేశం సురక్షితంగా, పటిష్ఠంగా ఉన్నప్పుడే మనకు నివసించడానికి ఒక ప్రశాంతమైన ఆవాసం ఉంటుంది. మన మాతృభూమిని ఎన్నటికీ వదులుకోకూడదు" అని నిర్మల సీతారామన్ పేర్కొన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, మధ్యప్రాచ్యంలో నెలకొన్న అశాంతి వంటి ప్రపంచ పరిణామాలను ప్రస్తావిస్తూ, దేశ భద్రత, స్థిరత్వం యొక్క ఆవశ్యకతను ఆమె ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ స్థూల ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకుంటూ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని ఆమె కొనియాడారు. తమిళనాడు రాష్ట్రం పారిశ్రామిక, సాంకేతిక రంగాలలో హబ్‌గా విరాజిల్లుతోందని, ముఖ్యంగా శ్రీపెరంబుదూర్-ఒరగడమ్ కారిడార్ ఆటోమొబైల్, స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల అంతర్జాతీయ కేంద్రంగా నిలుస్తోందని తెలిపారు. కోయంబత్తూరు, మధురై వంటి నగరాల్లోని గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీలు) వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయని ఆమె వివరించారు. ఉద్యోగినులను ప్రోత్సహించేందుకు వీలుగా ప్రతి జిల్లాలో వర్కింగ్ విమెన్స్ హాస్టళ్లను ఏర్పాటు చేసేందుకు బడ్జెట్‌లో ప్రత్యేక నిధులను కేటాయించినట్లు ఆమె గుర్తుచేశారు. ఈ సందర్భంగా 'తిరుక్కురళ్'లోని సూక్తులను ఉటంకిస్తూ, పట్టభద్రులు అహంకారాన్ని వీడి వినయంతో మెలగాలని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని ఆమె హితవు పలికారు.

# నిరుద్యోగుల అవకాశాలపై సాక్షి విషం చిమ్ముతోంది

మొదటిపేజీ తరువాయి

నియామకాలు చేపడితే అనుమానాలు సృష్టిస్తారు... ఇదే వైసీపీ, సాక్షి మార్కు నిరుద్యోగ వ్యతిరేక రాజకీయం అని మంత్రి వ్యాఖ్యానించారు.దఅభ్యర్థులే కోరారు.. ప్రభుత్వం మానవీయంగా స్పందించింది జాబ్ క్యాలెండర్‌లో భాగంగా జీఓఎంఎస్ నెం. 21 ద్వారా ఈ పోస్టులను ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వం తొలుత నిర్ణయించిందని మంత్రి వివరించారు. అయితే గత ఎనిమిదేళ్లుగా నియామకాలు జరగలేదని, ఇప్పుడు అకస్మాత్తుగా పరీక్షా విధానం తీసుకొస్తే ఇన్నేళ్లుగా ఎదురుచూస్తున్న అభ్యర్థులు నష్టపోతారని వెటర్నరీ నిరుద్యోగుల సంఘమే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిందన్నారు. కనీసం ఈ ఒక్కసారికి పాత వెయిటేజీ విధానాన్ని కొనసాగించాలని వారు కోరారని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖలోనూ వెయిటేజీ విధానం అమలులో ఉండటం, అభ్యర్థుల విజ్ఞప్తిలో న్యాయం ఉండటంతో ప్రభుత్వం అన్ని అంశాలను పరిశీలించి జీఓఎంఎస్ నెం. 52 ప్రకారం పరీక్ష లేకుండా మెరిట్, వెయిటేజీ ఆధారంగా నియామకాలు నిర్వహించాలని ఏపీపీఎస్సీను కోరిందని మంత్రి తెలిపారు. అయితే ప్రస్తుత పని ఒత్తిడి, పరీక్ష లేకుండా వెయిటేజీ విధానంలో నియామకాలు చేపట్టేందుకు అవసరమైన సమయం లేకపోవడంతో ఈ ప్రక్రియను నిర్వహించలేమని ఏపీపీఎస్సీ తెలియజేసిందన్నారు. అందుకే జీఓఎంఎస్ నెం.22 ద్వారా ఈ ఒక్కసారికి మాత్రమే పాత విధానంలో పశుసంవర్ధక శాఖ ద్వారా నియామకాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని స్పష్టం చేశారు. ఇక్కడ దాచింది ఏముంది? రహస్యం ఏముంది? ప్రభుత్వం జారీ చేసిన జీవోలోనే 'ఈ ఒక్కసారికి మాత్రమే' అని స్పష్టంగా ఉంది. భవిష్యత్ నియామకాలను ఏపీపీఎస్సీ ద్వారా పరీక్షా విధానంలో నిర్వహిస్తామని కూడా స్పష్టంగా పేర్కొన్నాం అని మంత్రి పేర్కొన్నారు.

# భక్తి శ్రద్ధలతో వినాయక చవితి పూజలు

(ప్రజా సీమ) :

సామర్లకోట పట్టణంలో భక్తి శ్రద్ధలతో వినాయక చవితి పండుగను ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. సోమవారం ఉదయం పట్టణ మండల ప్రాంతాల్లో గల ప్రతి వీధిలో వినాయక మండపాలు ఏర్పాటు చేసి రంగు రంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. పర్యావరణానికి ప్రాధాన్యత నిస్తూ ఎక్కువ మంది భక్తులు మట్టితో చేసిన వినాయక ప్రతిమలను పూజల్లో వినియోగించారు. పంచారామ క్షేత్ర మయిన చాళుక్య కుమారారామ భీమేశ్వర స్వామి ఆలయం నందు ఉపాలయాల్లో వేంచేసియున్న విఘ్నేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకంలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా ఆలయంలో లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు.



# పర్యావరణం, పరిరక్షణకు మట్టి వినాయకుడు

(ప్రజా సీమ) :

కరప మండలంలో వినాయక చతుర్థిని పురస్కరించుకుని వాడవాడలా వినాయక మండపాలు ఏర్పాటు చేసి ఘనంగా భక్తులు వినాయక చవితి వేడుకలు జరుపుకున్నారు. కరప గ్రామం మెరకవీధిలో ఆరడుగుల మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ తాతీలు పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి మట్టి విగ్రహాలను ఉపయోగించాలని తెలిపారు. లోకంలో మొదటి పూజ విగ్నేశ్వరునితోనే మొదలవుతుందని దేశవ్యాప్తంగా జరిగే పండగలలో వినాయక చవితి ముఖ్యమైనదని పేర్కొన్నారు. స్వతంత్ర పోరాటంలో గణేష్ నవరాత్రుల సమయంలో ముఖ్య నాయకులు సమావేశమై స్వతంత్ర పోరాటానికి పథక రచన చేసే వారని పేర్కొన్నారు.నక్కవారి పేట, సీతమ్మ పేట, పల్లపు వీధి, నిలయ్య తోట, కొత్తపేట, సూర్యారావుపేట, పంచాయితీ సెంటర్, దేవాలయం వీధి పలుచోట్ల వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసి చూడముచ్చటగా మండపాలు విద్యుత్ వెలుగులతో రమణీయంగా కనుల పండుగగా పూజల నిర్వహిస్తున్నారు. భక్తులు ఈ విశేషమైన పండగలో వ్రతమాచరించి తొమ్మిది రోజులు నియమనిష్ఠలతో పండగను జరుపుకుంటారు.



# మట్టి కాణిపాక వినాయకుడు

## కాకినాడ హరీష్ స్పోర్ట్స్ వద్ద

(ప్రజా సీమ) :

కాకినాడ: గత 40 సంవత్సరాలుగా కాకినాడ హరీష్ స్పోర్ట్స్ వద్ద శ్రీ గణపతి నవరాత్రులు శ్రీ గణపతి యువ బాల భక్త బృందం ప్రెసిడెంట్ తలాటం హరీష్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి ఈ సంవత్సరం మట్టి కాణిపాక వినాయకుడు నిలబెట్టడం జరిగింది తలాటం హరీష్ మాట్లాడుతూ మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అన్నారు ప్రతి ఒక్కరు మట్టి వినాయకుడినే పూజించాలని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ముఖ్యంగా దేవస్థానంకు చెందిన వినాయకుడి గుడుల వద్ద పందిరిలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు నిలబెట్టడం వలన భక్తులకు అవగాహన తగ్గిపోతుంది అని ప్రభుత్వం వారు వచ్చే సంవత్సరం నుండి అయినా సరే వినాయకుడి దేవస్థాన గుడి పందిరిలో మట్టి వినాయకుని నిలబెట్టాలని హరీష్ అన్నారు. పూర్వం నుండి నదులు కాలువలు మట్టి వినాయకుడిని నిమజ్జనం చేయడం వలన నదులలో, చెరువులో కొత్త మట్టి ఏర్పడేది,ఈరోజు ఎన్నో నదులు చెరువులు కాలువలు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వలన కరగక జలప్రాణులకి మనుషులకి ఎంతో అనారోగ్యం పాలవుతున్నారని తలాటం హరీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో తలాటం కళ్యాణ్, జనసేన వీరబాబు, మణికంఠ, రామ శేషాద్రి, రాజు, ఎలక్ట్రికల్ శ్రీను, కొవ్వూరు ప్రసాద్ పాల్గొన్నారు



# మధుసూదన్ నాయుడుని కలిసిన రాగల సోదరులు

## - స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై చర్చలు

మదనపల్లె (ప్రజా సీమ) :

రొంపిచర్ల మండలం,బండకిందపల్లెకి చెందిన తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్ ఆయన సోదరులు కుమార్ రాజాగౌడ్, మల్లికార్జునగౌడ్ ,వినోద్ కుమార్ గౌడ్,లోకేష్ గౌడ్,చంద్రమోహన్ తదితరులు కల్లూరు పర్యటనకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మధుసూదన్ నాయుడుని మర్యాదపూర్వ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ఆనంద్ గౌడ్ తమవంతు కృషి చేస్తామని వారు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువనేత నారా లోకేష్ బాబు ఆశయాలకు అనుగుణంగా ఉమ్మడి జిల్లాలో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి,ఎన్.అమరనాథ్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి మధుసూదన్ నాయుడు ఎంపిక ఉపయోగపడుతుందని నియోజకవర్గం అభివృద్ధికి కార్యకర్తల సంక్షేమానికి ఆయన చేస్తున్న కృషికి అందరి తోడ్పాటు ఉంటుందని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.స్థానిక సంస్థల ఎన్నికలో క్లీన్ స్వీప్ చేసి చరిత్ర తిరగరాయడం ఖాయమని వారు వెల్లడించారు.



# డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్లపై మండల పరిషత్ లో నేడు మండల అఖిలపక్ష భేటీ

## .-రాజకీయ పార్టీల నేతలకు అధికారుల ఆహ్వానం

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్లపై అభ్యంతరాలు, సూచనలు స్వీకరించేందుకు గొల్లప్రోలు మండల పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఉదయం 10 గంటలకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సాలట్రాజు తెలిపారు. ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితాను మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం,తహసీల్దార్ కార్యాలయం నోటీసు బోర్డులతో పాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నోటీసు బోర్డుల్లో ప్రచురించారు.జాబితాపై ఏవైనా అభ్యంతరాలు,సూచనలు ఉంటే సమావేశంలో తెలియజేయాలని అధికారులు కోరారు.మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు తప్పనిసరిగా సమావేశానికి హాజరై తమ అభిప్రాయాలను తెలియజేయాలని సూచించారు.




# గుండి సబ్ స్టేషన్ ఇంజనీర్లను సన్మానించిన గోపాలరావుపేట లయన్స్ క్లబ్:

(ప్రజా సీమ) :

రామడుగు మండలం గోపాల్ రావుపేట లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఇంజనీర్స్ డే సందర్భంగా లయన్స్ భవన్ గోపాల్ రావు పేటలో గుండి సబ్ స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ కమలేష్ రామడుగు మండల్ పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ సుమన్ ను లయన్స్ క్లబ్ వారు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు గౌడుగు అంజి యాదవ్ సెక్రటరీ పాకాల మోహన్ కోశాధికారి మూల అనంతరెడ్డి మైక్రో కేబినెట్ మెంబర్స్ గోలి మధుసూదన్ రెడ్డి కర్ర శ్యాం సుందర్ రెడ్డి రాంపల్లి శ్రీనివాస్ వైస్ ప్రెసిడెంట్ కర్ర రాజిరెడ్డి డైరెక్టర్స్ ముదుగంటి రాజిరెడ్డి చాడ దామోదర్ రెడ్డి ముదుగంటి చంద్రశేఖర్ రెడ్డి పబ్బతి మల్లారెడ్డి ఎడవెల్లి రాజిరెడ్డి పాల్గొన్నారు.




# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల దరఖాస్తు స్వీకరణ గడువు పెంచాలని

## -గొల్లప్రోలు బిజెపి పట్టణ అధ్యక్షులు చిట్టా మధు

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )



గొల్లప్రోలు బిజెపి పట్టణ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు మాట్లాడుతూ,కూటమిలో భాగంగా,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ధరఖాస్తు స్వీకరణ గడువు ఈ నెల 16 వరకు పెట్టడం జరిగింది.కావున 12,13,14, సెలవులు వరసగా రావడంతో,పింఛన్లుకు సంబంధించిన అవసరమైన సర్టిఫికెట్ లు ఆధార్ తో అనుసందానమైన ఫోన్ నెంబర్ ,బ్యాంకు ఏకౌంటు పొందడానికి, సెలవులు కారణంగా త్రీవ ఇబ్బందులకు గురువుతున్న సందర్భంగా,కొన్ని చోట్ల సర్వర్ పనిచేయడం లేదని,పింఛన్లు కోసం ధరఖాస్తు చేసుకునేందుకు ఆందోళనలు చెందుతున్నారని,ఈ సమస్యలు పై దృష్టి సారించి,రాష్ట్ర ప్రభుత్వం వారు పెద్ద మనసు తో ధరఖాస్తు స్వీకరణ గడువు పెంచాలని, విజ్ఞప్తి చేస్తునాము.

# 33వ వార్డులో ఘనంగా వినాయక చవితి వేడుకలు

## - హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

## - ఘనస్వాగతం పలికిన కమలామర్రి కృష్ణ కుటుంబ సభ్యులు

మదనపల్లె (ప్రజా సీమ) :

పట్టణంలోని నీరుగట్టువారిపల్లి పరిధిలోని 33వ వార్డులో వార్డు అధ్యక్షుడు రామిశెట్టి కృష్ణ (కమలామర్రి) కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సోమవారం రాత్రి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా,ఆయన తనయుడు జునైద్ అక్బరీలు సందర్శించారు.ముందుగా వారికి రామిశెట్టి కృష్ణ కుటుంబ సభ్యులు హారతులిచ్చి ఘనస్వాగతం పలికారు.ఇందులో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమ పథకాలు అద్భుతంగా కొనసాగుతున్నాయన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవమైన పాలన,సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలతో ప్రజలు ఆనందంగా జీవిస్తున్నారన్నారు.చేనేత రంగం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు.నేతన్న సేవలో పథకం ద్వారా చేనేత కార్మికులకు రూ.25 వేలు అందజేసి భరోసా కల్పించడం జరిగిందన్నారు.గణనాథుడి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి నియోజకవర్గం సస్యశ్యామలం కావాలని,చేనేత రంగం గణనీయమైన అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు రామిశెట్టి రెడ్డి కేశవ,రెడ్డి శేఖర్,33వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.





ప్రజాసీమ

# ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలి

## - మాజీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు

## - విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు

**వేంపల్లె ప్రజాసీమ:**

వినాయకుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని, విఘ్నాలన్నీ తొలిగిపోయి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మాజీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు కోరారు. ఆదివారం వేంపల్లె పంచాయతీ పరిధిలోని చింతలమడుగు పల్లి, పట్టణంలోని జీఎం కాంప్లెక్స్ వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వరుడు జ్ఞానానికి, వివేకానికి, విజయానికి ప్రతిక అని, మన సంస్కృతి, ఆధ్యాత్మిక చైతన్యానికి వినాయక చవితి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కసిరెడ్డి ఆది, దివాకర్, పుల్లయ్యతోట నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# మోక్షగుండం విశ్వేశ్వరయ్య కారణజన్ముడు

## - ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య కారణజన్ముడని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి అన్నారు. మంగళవారం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పాల్గొని చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ మైసూరు సంస్థానానికి దివాన్ గా ఉంటూ పారిశ్రామిక, విద్యా పరమైన అభివృద్ధికి విశ్వేశ్వరయ్య కృషి చేశారన్నారు. కావేరీ నదిపై కృష్ణరాజ సాగర్ ఆనకట్ట నిర్మించి అపర భగీరథుడు అనిపించుకున్నారని, మైసూరు సబ్బుల కర్మాగారం, యూనివర్సిటీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్, భద్రావతి ఉక్కు కర్మాగారం స్థాపనలో కీలక పాత్ర పోషించారన్నారు. హైదరాబాద్ లోని అద్భుతమైన డ్రైనేజీ వ్యవస్థ, ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల నిర్మాణాల రూపశిల్పి, తిరుమల తిరుపతి దేవస్థానం ఘాట్ రోడ్డు నిర్మాణంలో విశ్వేశ్వరయ్య పాత్ర ప్రశంసనీయం అన్నారు. ఆయన జయంతిని జాతీయ ఇంజనీర్ల దినోత్సవం జరుపుకుంటారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తులసిరెడ్డి సతీమణి అలివేలమ్మ, నాయకులు ధృవకుమార్ రెడ్డి, రామకృష్ణ, వెంకటేష్, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, వేమయ్య, రాజేష్, బద్రీ, రాఘవయ్య, వినయ్, సాయి, రమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక రీచ్ ని ఆపివేయాలి.. తహసీల్దార్ కి వినతి

## - పంట పొలాలకు నిళ్లు రావడం లేదని రైతుల మోర

## - ఇసుక రీచ్ వద్ద రైతులు నిరసన

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక పాపాగ్నినదిలో కొనసాగుతున్న ఇసుక రీచ్ ని వెంటనే ఆపివేయాలని వైసిపి నేతలు, రైతులు డిమాండ్ చేశారు. మంగళవారం ఇసుక రీచ్ ప్రాంతంలో రైతులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ శివశంకర్ రెడ్డిని వైసిపి నేతలు, రైతులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపాగ్నినదిలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు కొనసాగుతున్నాయని, దీంతో తమ పంట పొలాల బోర్ల నుంచి నీళ్లు రావడం లేదని వాపోయారు. నిబంధనల మేరకు మూడు అడుగులు మాత్రమే ఇసుక తోవాల్సి ఉండగా 10 అడుగుల మేర లోతు ఇసుక తవ్వకోవడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోయి పంటల సాగుకు నీటి కోరత ఏర్పడుతుందన్నారు. ఓవైపు ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వర్షభావ పరిస్థితులు కూడా లేవని, మరోవైపు నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకంతో నీళ్లు అడుగంటి పోయే దుస్థితి నెలకొందన్నారు. ఇలాగే కొనసాగితే తమ పంట పొలాలు పూర్తిగా ఎండిపోయి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. అంతేకాకుండా పాపాగ్నినది ద్వారా 14 గ్రామాలకు తాగు, సాగునీటి సరఫరా జరుగుతుందని, ప్రభుత్వం స్పందించి వెంటనే ఇసుక రీచ్ ని నిలుపుదల చేయాలని వైసిపి నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యుడు ఎం.రవికుమార్ రెడ్డి, వైసిపి కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్, నాయకులు రెడ్డయ్య, నరసింహగౌడ్, ప్రసాద్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సాఫ్ట్ బాల్ పోటిల్లో ఉత్తమ ప్రతిభ

## - హెచ్ఎం శ్రీనివాస రెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విధ్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటిల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు హెచ్ఎం శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆ పాఠశాల ఆవరణలో విధ్యార్థులు చెన్నకేశవ, మహీంద్రా లను హెచ్ఎం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11 నుండి 13వ తేదిల వరకు విజయనగరం జిల్లా బొబ్బిలిలో రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటిల్లో తమ పాఠశాలకు చెందిన విధ్యార్థులు పాల్గొని, మూడో స్థానం కైవసం చేసుకున్నట్లు తెలిపారు. భవిష్యత్ లో మరిన్ని విజయాలు సొంతం చేసుకుని పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. విధ్యార్థుల పట్ల హెచ్ఎం తో పాటు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.



# భక్తి శ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు

## - వేంపల్లెలో టెంకాయలతో వినాయకుడు

**వేంపల్లె ప్రజాసీమ:**



స్థానిక పాతపేటలో శ్రీవరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి 15వ వార్షికోత్సవ వేడుకలను భక్తీ శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రకృతి పరిరక్షణకు టెంకాయలతో వినాయకుడిని తయారు చేసి కొలువు తీర్చినట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు. 700 టెంకాయలతో 9 అడుగుల వినాయకుడిని తయారు చేసి అర్చకుడు హరిప్రవీణ్ నేతృత్వంలో వేద మంత్రోచ్చారణతో పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ వినాయకుడు విఘ్నాలను తొలగించే దేవుడు మాత్రమే కాదని, మన ప్రకృతిని కాపాడే బాధ్యతను కూడా మనకు గుర్తు చేసే దైవమన్నారు. టెంకాయలతో వినాయకుడిని తయారు చేయడం ద్వారా ప్రకృతిని పూజించినట్లు, రక్షిద్దామని ఉద్దేశ్యం గొప్ప సందేశాన్ని ప్రజలకు ఇస్తున్నామన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులు ప్లాస్టిక్ అలంకారాలు వద్దన్నారు. టెంకాయలతో విభిన్నంగా తీర్చిదిద్దిన ఈ వినాయకుడికి భక్తులు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# 17న గుండె సంబంధిత వైద్యులు రాక

## - ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**వేంపల్లె ప్రజాసీమ:**



ఈనెల 17వ తేదీన ప్రముఖ కార్డియాలజీస్ట్ వైద్యుడు డాక్టర్ ఎన్.శ్రావణ్ కుమార్ రెడ్డి వేంపల్లెకు రానున్నట్లు డాక్టర్ బాషా హాస్పిటల్ సిబ్బంది తెలిపారు. కడప నగరంలోని వేదాంత హాస్పిటల్ కి చెందిన ప్రముఖ వైద్య నిపుణుడు గుండె సంబంధిత వ్యాధులపై వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. దీంతో పాటు ఇసిజీ, 2డి ఇకో సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు డాక్టర్ అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. మరిన్ని సమాచారం కోసం స్థానిక బాషా హాస్పిటల్ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

# ధనేకుల రామారావు మృతి విచారకరం

**వేంపల్లె ప్రజాసీమ:**

రాజధాని అమరావతి జేఏసీ సభ్యుడు, రైతు నాయకుడు ధనేకుల రామారావు మృతి విచారకరమని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి అన్నారు. మొదటి నుంచి రామారావు రాజధాని అమరావతి ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు. ఆయన ఆత్మకు ప్రశాంతిని ప్రసాదించాలని పరమేశ్వరుని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఓపెన్ డిగ్రీ ప్రవేశానికి గడువు పొడగింపు

## - ప్రిన్సిపాల్ డా.ఉషశ్రీ

**వేంపల్లె ప్రజాసీమ:**

డా. బిఆర్ అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ ప్రవేశానికి అక్టోబర్ 13 వరకు గడువు పొడగించినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఉషశ్రీ, కోఆర్డినేటర్ నాగేంద్ర వెల్లడించారు. 2026-27 ఓపెన్ డిగ్రీలో బిఏ, బికాం, బిఎస్సీ, బి.లీబ్ కోర్సులకు ప్రవేశాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఇంటర్, పాలిటెక్నిక్, ఐటిఐ, 3 ఏళ్ల డిప్లమా పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని, వయసు పరిమితి లేదన్నారు. విధ్యార్థులు, ఉద్యోగులు, గృహిణిలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు కళాశాలకు సంప్రదించాలని సూచించారు.

# టీమ్ క్రేజీ బాయ్స్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు

## - హాజరైన జనసేన యువ నాయకుడు శ్రీరామ హరిహరన్

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పట్టణంలోని గొల్లపల్లి నందు టీమ్ క్రేజీ బాయ్స్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.టీం క్రేజీ బాయ్స్ నిర్వాహకులు వరుణ్ గౌడ,కార్తీక్ నాయుడు,మల్లి వారి యొక్క ఆత్మీయ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి మదనపల్లి జనసేన పార్టీ యువ నాయకులు శ్రీరామ హరిహరన్ ముఖ్య అతిథిగా హాజరై వినాయకునికి ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించారు.అనంతరం ఉత్సవ నిర్వాహకులు మరియు స్థానిక యువతతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీరామ హరిహరన్ మాట్లాడుతూ హిందువులకు అతి ముఖ్యమైన పర్వదినాలలో వినాయక చవితి పండుగ ఒకటని,పండుగను ప్రజలందరూ సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలను అందించాలని ఆకాంక్షించారు.యువత ఐక్యతతో,భక్తిశ్రద్ధలతో ఇలాంటి ఆధ్యాత్మిక మరియు సామాజిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఉమా,నవీన్,కార్తీక్,కిషోర్,పవన్ రాయల్,దినకర్,రఫీ,వెంకీ,మహేష్,శశీ,సన్నీ మరియు జనసేన సోను,జనసేన నవాజ్,సుప్రీం హర్ష,సత్య,ప్రవీణ్,అబ్దుల్,పునీత్ చౌదరి,కుషాల్,రోహన్,కుమార్,సాయి,తేజ తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# విగ్నేశ్వరుడి కృపతో చేనేత రంగం అభివృద్ధి పథంలో నడవాలి

## - రామారావు కాలనీ చేనేత నాయకులు పురుం సహదేవ ఆకాంక్ష

## - వినాయక చవితి వేళ ప్రత్యేక పూజా కార్యక్రమాలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

గణనాధుడి కృపాకటాక్షాలతో చేనేత రంగం అభివృద్ధి సాధించాలని,చేనేత కార్మికుల జీవితాల్లో ఆనందం నిండాలని మదనపల్లె పట్టణం,రామారావు కాలనీ (3వ వార్డు)కి చెందిన చేనేత నాయకులు పురుం సహదేవ పేర్కొన్నారు.వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులు,చేనేత కార్మికులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం తర్వాత చేనేత రంగంపై ఎక్కువమంది ఆధారపడి జీవిస్తున్నారన్నారు.అయితే ప్రస్తుతం చేనేత రంగం గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోందన్నారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా ముడిసరుకు ధరలు పెరిగిపోయాయని,అనుకున్న స్థాయిలో పట్టుచీరలకు డిమాండ్ లేదన్నారు.దీంతో యజమానులు తీవ్రంగా నష్టపోవడంతోపాటు కార్మికులు ఉపాధిని కోల్పోతున్నారన్నారు.పట్టురాయితీతోపాటు,అనుకున్న స్థాయిలో సబ్సిడీ రుణాలు అర్హులైన వారికి మంజూరు కావడం లేదన్నారు.దీంతో పెట్టుబడులు ఎక్కువై నష్టాలు చవిచూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగం అభివృద్ధికి,నేతన్నల సంక్షేమానికి ప్రత్యేక చొరవ చూపాలని,నీరుగట్టువారిపల్లి పట్టుచీరలకు బ్రాండ్ ఇమేజ్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.వినాయకుడి ఆశీస్సులతో చేనేతరంగం పూర్వవైభవం సంతరించుకోవాలని,చేనేత కార్మికులు అభివృద్ధి పథంలో నడవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ పూజా కార్యక్రమంలో పురం గాయత్రి,పురం సందీప్,నాగభూషణ్ రెడ్డి,దేవేంద్ర,రెడ్డెప్ప,ఆదిమూర్తి,శంకర్ రెడ్డి,తరిగొండ శేఖర్,పూర్ణ,రత్నాకర్,చేనేత కార్మికులు వెంకటేష్,నవీన్ రెడ్డి,మల్లేష్ నాయక్,హరి తదితరులు పాల్గొన్నారు.





ప్రజాసీమ

# ఎల్నినో ప్రభావంతో వ్యవసాయ రంగంలో సంక్షోభం

- కరువు నివారణ చర్యలకు ప్రభుత్వం శ్రీకారం
- హంద్రీ-నీవా నీటితో చెరువులకు జలకళ
- తెలుగుదేశం సీనియర్ నాయకులు ఆర్.జె వెంకటేష్ వ్యాఖ్యలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

వ్యవసాయరంగంపై ఎల్నినో తీవ్రప్రభావం చూపుతోందని,దీని కారణంగా గత వంద సంవత్సరాల కాలంలో ఎన్నడూ లేని విధంగా భారతదేశంలోని పలు రాష్ట్రాలు కరువు పరిస్థితులు ఎదుర్కొంటున్నాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆర్.జె. వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం నిమ్మనపల్లి కూడలిలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణ గాలులు ప్రభావం మేఘాలపై పడడంతో ఏపీలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. సాధారణంగా జులై,ఆగస్టు నెలల్లో మంచి వర్షాలు కురిసేవని అయితే ఈ ఏడాది సెప్టెంబర్ వచ్చినప్పటికీ వర్షాల జాడ లేదన్నారు.కేవలం 52 శాతం వర్షపాతం నమో దు కావడంతోమామిడి,చీని, అరటి,దానిమ్మ,సపోటా వంటి ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయన్నారు.భూగర్భ జలాలు అడుగంటి బోర్లు నిలిచిపోవడంతో వ్యవసాయం కష్టతరంగా మారిందన్నారు .దీనిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కరువు నివారణ చర్యలు చేపట్టాలని ప్రధానమంత్రి ప్రకృతి ఆధారిత భీమా,ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాల ద్వారా రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా హంద్రీ-నీవా జలాలతో ప్రయోజనం చేకూర్చేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.వైసీపీ పాలనలో హంద్రీ-నీవా సుజల స్రవంతి పూర్తిగా నిర్వీర్యమైందన్నారు.ఇప్పుడు మళ్లీ కృష్ణా జలాలు కరువు నేలను తాకాయన్నారు.ప్రస్తుతం హంద్రీ-నీవా జలాలు తంబళ్లపల్లి,మదనపల్లె నియోజకవర్గాలోకి ప్రవేశించడం శుభసూచకమన్నారు.ఈ నీటిని కుప్పం వరకు తీసుకెళ్లి అక్కడ ముఖ్యమంత్రి చేతుల మీదుగా జలహారతి ఇవ్వడం జరుగుతుందన్నారు.ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా నేతృత్వంలో మదనపల్లి నియోజకవర్గంలో జల హారతి కార్యక్రమాన్ని నిర్వహించి చెరువులు నింపడం జరుగుతుందని,బసినికొండ చెరువుతోపాటు నిమ్మనపల్లి మండలంలో చెరువులను సైతం నింపడం ద్వారా ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున,తెలుగు యువత నాయకులు శివకృష్ణ,గోపాల్,కె.రమణ,వేణు,మంజునాథ్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# బోగస్ కుల సర్టిఫికెట్లను అరికట్టండి కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన షణ్ముగం!

## ఎమ్మార్వోలకు రాతపూర్వకమైన ఆదేశాలు జారీ చేయమన్న కలెక్టర్!

**పుంగనూరు ప్రజాసీమ :**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో చిత్తూరు జిల్లాలో బోగస్ కుల సర్టిఫికెట్లను అరికట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షణ్ముగం తమ సంఘ సభ్యులతో కలిసి మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించారు .తక్షణం మే స్పందించిన జిల్లా కలెక్టర్ జిల్లా డిఆర్ఓ కి జిల్లాలోని అందరి తాసిల్దారులకు వ్రాతపూర్వకమైనటువంటి ఆదేశాలు పంపాలని కుల సర్టిఫికెట్లు జారీ చేసేటప్పుడు నిశితంగా పరిశీలించి సర్టిఫికెట్లను జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు . ఈ సందర్భంగా షణ్ముగం మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి లకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బిసి లకు కల్పించిన రిజర్వేషన్లను బీసీ వర్గాలకు పూర్తి ఫలాలు అందనివ్వకుండా కొన్ని కులాలు దుర్వినియోగపరుస్తున్నాయని వాటిని అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వం , జిల్లా కలెక్టర్ ఎంఆర్ఓ వీఆర్వోల మీద ఉందని,
చిత్తూరు జిల్లాలో పెరిక వడబలిజ, కృష్ణ బలిజ,సూర్య బలిజ పెరిక, ఒక్కలిగార కులాలు లేకపోయినప్పటికీ జిల్లాలో కొంతమంది కుల సంఘాల నాయకుల దగ్గర కుల ధ్రువీకరణ పత్రాలు పొంది తహసీల్దార్ దగ్గర ఈడిగలుగా పెరికలుగా, దాసరి కులాలకు సంబంధించిన వ్యక్తులుగా తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలు తో బీసీ సర్టిఫికెట్లు పొందుతున్నారన్నారు.రాజులు అగ్నికుల క్షత్రియులుగా రెడ్లు వన్నెకాపులుగా,
వకిలగరు( కర్ణాటక )గా పల్లె కాపులుగా రెడ్డిగా లుగా బీసీ జాబితాలో నకిలీ సర్టిఫికెట్లు పొంది ఇప్పటివరకు విద్యా ఉద్యోగ రంగాలలో లబ్ధి పొ



# చెరువు మట్టి స్వాహా. అధికారుల మౌనం!





**పెనగలూరు,( ప్రజాసీమ )**

పెనగలూరు మండలం, ఓబిలి పంచాయతీ పరిధిలోని ఓబిలి చెరువు పై మట్టి మాఫియా కన్ను పడిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గత కొద్దిరోజులుగా చెరువులో నుంచి జేసీబీ యంత్రాలతో మట్టిని పెద్ద ఎత్తున తవ్వి, సమీపంలోని ఓబిలి గ్రామంలో అనధికారిక లేఔట్‌కు తరలిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. చెరువు మట్టిని విచ్చలవిడిగా తరలిస్తున్నప్పటికీ సంబంధిత రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా మట్టి తరలింపు జరుగుతున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్నలు స్థానికుల్లో వెల్లువెత్తుతున్నాయి.చెరువులు కేవలం మట్టి నిల్వలు కావని, గ్రామీణ ప్రాంతాల నీటి భద్రతకు కీలకమైన ప్రభుత్వ ఆస్తులని గ్రామస్థులు గుర్తు చేస్తున్నారు. చెరువు నుంచి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే భవిష్యత్తులో చెరువు స్వరూపం దెబ్బతినడంతో పాటు, నీటి నిల్వ సామర్థ్యంపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఒకవైపు చెరువు మట్టి యథేచ్ఛగా తరలిపోతుంటే, మరోవైపు సంబంధిత శాఖల అధికారులు నిశ్శబ్దంగా ఉండటంపై అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. మట్టి తరలింపునకు అనుమతులు ఉన్నాయా? ఉంటే ఎవరు ఇచ్చారు? ఎంత పరిమాణంలో మట్టి తరలించేందుకు అనుమతి ఇచ్చారు? ఏ అవసరానికి తరలిస్తున్నారు? అనే ప్రశ్నలకు అధికారులు స్పష్టత ఇవ్వాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

**అధికారుల మౌనం వెనుక మర్మమేంటి?**

ప్రభుత్వ చెరువు నుంచి మట్టి తరలింపు జరుగుతున్నట్లు ఫిర్యాదులు, ఆరోపణలు వస్తున్నప్పటికీ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించకపోవడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**ఉన్నతాధికారులు స్పందించాలి**

ఓబిలి చెరువులో జరుగుతున్న మట్టి తవ్వకాలు, తరలింపుపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. చెరువు విస్తీర్ణం, తవ్విన మట్టి పరిమాణం, మట్టి తరలించిన వాహనాలు, అనుమతులు, మట్టి ఎక్కడికి తరలించారనే అంశాలపై అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని కోరుతున్నారు.ప్రభుత్వ ఆస్తిని కాపాడాల్సిన అధికార యంత్రాంగం మౌనం వహిస్తే అక్రమాలకు మరింత ఊతమిచ్చినట్లే అవుతుందని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ఓబిలి చెరువు మట్టి తరలింపు వ్యవహారంపై నిజానిజాలు నిగ్గు తేల్చాలని వారు డిమాండ్ చేస్తున్నారు





# పాఠశాల తల్లిదండ్రుల కమిటీ (రావీజ) ఎన్నికలపై అవగాహన సదస్సు

## ఎన్నికల షెడ్యూల్, విధానంపై వివరించిన మండల విద్యాశాఖ అధికారి-1 చక్రధర్ రాజు

**పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:**

పాఠశాల తల్లిదండ్రుల కమిటీ రావీజ పునర్నిర్మాణం, ఎన్నికల నిర్వహణ విధానంపై పుల్లంపేట మండల విద్యాధికారి కార్యాలయం నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ చక్రధర్ రాజు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ఎన్నికల ప్రక్రియ, సభ్యుల ఎంపిక, పదవీకాలం తదితర అంశాలపై వివరించారు. సెప్టెంబర్ 15న ఎస్ఎంసీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ అవుతుందని, సెప్టెంబర్ 18న ఓటర్ల జాబితా ప్రదర్శన, సెప్టెంబర్ 25న అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారం అనంతరం తుది ఓటర్ల జాబితా విడుదల చేస్తారని తెలిపారు. సెప్టెంబర్ 29న ఎస్ఎంసీ సభ్యుల ఎన్నికలు, చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక, ప్రమాణ స్వీకారం, తొలి సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఎస్ఎంసీలో 75 శాతం మంది సభ్యులు తల్లిదండ్రులు లేదా సంరక్షకుల నుంచే ఉండాలని, మిగిలిన 25 శాతం సభ్యులను స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, పూర్వ విద్యార్థులు, అంగన్‌వాడీ, ఆశా, ఏఎన్ఎం తదితరుల నుంచి ఎంపిక చేస్తారని వివరించారు. కమిటీలో 50 శాతం మహిళలకు ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలు, ప్రత్యేక అవసరాలున్న పిల్లల తల్లిదండ్రులకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కిరణజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# నేటితరం ఇంజనీర్లకు స్ఫూర్తి సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య

- ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ ఎస్.రామలింగారెడ్డి
- కళాశాల ఆవరణంలో ఘనంగా ఇంజనీర్స్ డే







**మదనపల్లె (ప్రజా సీమ) :**

పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల నందు ఇంజనీర్స్ డే-2026 వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు.భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని,విద్యార్థులు తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని వాస్తవ జీవిత సమస్యల పరిష్కారానికి వినియోగించి దేశ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు .ప్రిన్సిపాల్ డాక్టర్ రాయుడు పేయ్యాల మాట్లాడుతూ సర్ మోక్షగుండం విశ్వేశ్వ రయ్య క్రమశిక్షణ,సమయపాలన ,అంకితభావం ,నిజాయితీ వంటి విలువలను ప్రతి ఇంజినీరింగ్ విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలన్నారు.డీన్-ఐక్యూఏసీ మరియు పి.ఎస్.బి సెల్ చైర్పర్సన్ డాక్టర్ ఎస్.మునిరత్నం మాట్లాడుతూ మంచి ఇంజినీరుకి సాంకేతిక నైపుణ్యాలతోపాటు సృజనాత్మకత, సమస్య పరిష్కార సామర్థ్యం,నైతిక విలువలు మరియు సామాజిక బాధ్యత అవసరమని తెలిపారు.ఇంజినీర్స్ డే సందర్భంగా పి.ఎస్.బి సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరాడోక్స్-2026 క్విజ్ పోటీ వివరాలను ఆయన వెల్లడించారు.ఈ పోటీలో ఐఎస్టిఈ,ఐఈటిఈ,సీఎస్ఐ విద్యార్థి విభాగాలకు చెందిన 48 జట్లు పాల్గొన్నాయి.రిటన్ టెస్ట్,రాపిడ్ ఫైర్,ఆడియో అండ్ విసుల్,క్లూ,పాస్ -ఆన్,బుజార్ వంటి ఆరు దశల్లో పోటీ నిర్వహించారు.ఇందులో భాగంగా పరాడోక్స్-2026 విజేతలు మరియు రన్నర్స్ జట్లకు బహుమతులు,ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి కళాశాలలోని వివిధ విభాగాల డీన్లు,విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

# సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా జరపాలి

## -తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన మంథని భారతీయ జనతా పార్టీ నాయకులు

**(ప్రజా సీమ) :**

సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా జరపాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేసింది. తెలంగాణ రాష్ట్ర బిజెపి శాఖ పిలుపుమేరకు మంగళవారం మంథని మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ సప్త సంకతా పార్టీ ప్రభుత్వం దృ పాత్ర పోషించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ భారీ స్టాచ్యూ ఆఫ్ లీు అందించాల పరిధిలో సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోగోజు శ్రీనివాస్, పట్టణ మాజీ అధ్యక్షులు బూడిద తిరుపతి, సీనియర్ నాయకులు రాపర్తి సంతోష్ , నారమల్ల కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, ఎడ్ల సాగర్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు గుడ్ల గురువేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం-

## శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత అజయ్ కుమార్ స్పష్టం

మదనపల్లె (ప్రజా సీమ) :

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆధ్యాత్మిక చింతన,సేవాభావాన్ని అలవర్చుకోవాలని పట్టణంలోని సొసైటీ కాలనీ నందు గల శ్రీ గుడ్ కంప్యూటర్స్ అధినేత చల్లా అజయ్ కుమార్ సూచించారు.సోమవారం రాత్రి పట్టణంలో రెడ్డీస్ కాలనీ,కురవంక,నక్కలదిన్నె,జీఆర్టీ జ్యువలరీస్ ఎదురుగా,బీసెంట్ రోడ్డుల వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఆయన సందర్శించారు.ఇందులో భాగంగా తన సతీమణి బిందు,కుమార్తె రెడ్డి లక్షితతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా అజయ్ కుమార్ దంపతులకు ఉత్సవ నిర్వహకులు ఘనస్వాగతం పలికి ఘనంగా సన్మానించగా వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు.ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఏటా మదనపల్లి పట్టణంలో గణేష్ ఉత్సవాలను వైభవంగా నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు.అదే స్ఫూర్తితో ఈ ఏడాది ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో వేడుకలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయని కితాబునిచ్చారు.వినాయకుడి కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురవాలని వ్యవసాయ,వ్యాపార రంగాలు అభివృద్ధి పథంలో నడవాలని,విద్యార్థులు అద్భుత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.అదేవిధంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.వినాయక చవితి వేడుకలలో పాల్గొనడం ఆనందంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ చాంద్ బాషా,ప్రజలు పాల్గొన్నారు.



# వినాయకుడి ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలి

## - గండి ఆలయ మాజీ చైర్మన్ కావలి కృష్ణతేజ

వేంపల్లె ప్రజాసీమ:

వినాయకుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుభిక్షంగా ఉండాలని గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కావలి కృష్ణతేజ ప్రార్థించారు. వినాయక చవితి వేడుకల్లో భాగంగా స్థానిక రెడ్డయ్య కాలనీలో ఏర్పాటు చేసిన మండపాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రార్థించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సిద్దోళ్ల ఈశ్వర్, జయశేఖర్, అశోక్, ప్రదీప్, తేజ, షరీఫ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు



# గండిక్షేత్రంలో హుండీల లెక్కింపు

## - సహాయ కమీషనర్ విశ్వనాథ్

వేంపల్లె ప్రజాసీమ:

గండి క్షేత్రంలోని శ్రీవీరాంజనేయ స్వామి దేవస్థానం హుండీలను లెక్కించినట్లు సహాయ కమీషనర్ విశ్వనాథ్ వెల్లడించారు. మంగళవారం. ఆలయంలోని 7 హుండీల లెక్కింపు ద్వారా రూ. 47.37 లక్షల నగదు, అన్నప్రసాద వితరణ హుండీ ద్వారా రూ.52 వేలు నగదు, బంగారు, వెండి వస్తువుల లెక్కింపు ప్రక్రియ కొనసాగిందన్నారు. లెక్కింపు బందోబస్తు నిమిత్తం ఆర్కేవ్యాలి ఏఎస్సై నాగరాజు, సేవకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ వెంకటస్వామి, పర్యవేక్షణ అధికారి సురేష్ కుమార్ రెడ్డి, అర్చకులు కేసరి స్వామి, రాజా స్వామి, ఏపిజిబి సిబ్బంది తద హాజరయ్యారు.
భక్తులకు అన్నదానం..ఆలయ శాస్వత నిత్యాన్నదాన పథకం ద్వారా 1900 మంది భక్తులకు అన్నదానం నిర్వహించినట్లు చైర్మన్ వెంకటస్వామి తెలిపారు. దాతల సహకారంతో స్వామి దర్శనానికి విచ్చేసే భక్తులకు అన్నదానం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.



# స్థానిక ఎన్నికలకు సన్నాహాలు ముమ్మరం రాజకీయ పార్టీలతో నేడు అవగాహన సదస్సు

పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పుల్లంపేట మండలంలో ఎన్నికల సన్నాహక చర్యలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ఎన్నికల అధికారి, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సెప్టెంబర్ 16న ఉదయం 11 గంటలకు పుల్లంపేట ఎంపీడీవో కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు.ఈ సమావేశంలో ఓటరు జాబితా పరిశీలన, పోలింగ్ కేంద్రాల ధ్రువీకరణ, ఎన్నికల ఏర్పాట్లపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. వీూజ, ్గాూజ పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలపై చర్చించనున్నట్లు తెలిపారు.

# మతసామరస్యానికి ప్రతీకగా షేక్ హుస్సేన్ భాష దాతృత్వం

## రూ.50 వేల విలువైన వినాయక విగ్రహాన్ని అందజేసి ఆదర్శంగా నిలిచిన ముస్లిం సోదరుడు

పీలేరు ప్రజాసీమ:

మతాలు వేరైనా మానవత్వం ఒక్కటేనని చాటిచెప్పే విధంగా పీలేరు పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో షేక్ హుస్సేన్ భాష తన దాతృత్వాన్ని చాటుకున్నారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా సుమారు రూ. 50 వేల విలువైన వినాయక విగ్రహాన్ని అందజేసి మతసామరస్యానికి ఆదర్శంగా నిలిచారు.రాజీవ్ నగర్ కాలనీలో ప్రతి ఏడాది భక్తిశ్రద్ధలతో నిర్వహించే వినాయక చవితి వేడుకలకు తనవంతు సహకారంగా షేక్ హుస్సేన్ భాష వినాయక విగ్రహాన్ని అందించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఆయనను అభినందిస్తూ, మతాలకు అతీతంగా ఇలాంటి సహకారం అందించడం సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తుందని పేర్కొన్నారు.మతం కన్నా మానవత్వమే గొప్పదని చాటుతూ..సమాజంలో మతాల పేరుతో భేదాలు పెరుగుతున్న సమయంలో షేక్ హుస్సేన్ భాష చేసిన ఈ కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. ఒక ముస్లిం సోదరుడు హిందువుల పండుగైన వినాయక చవితికి విగ్రహాన్ని అందించడం ద్వారా మతసామరస్యం, సోదరభావం, పరస్పర గౌరవం ఎంత ముఖ్యమో చాటిచెప్పారు.పండుగలు, సంప్రదాయాలు వేర్వేరైనా మనుషుల మధ్య ఉండాల్సింది ప్రేమ, ఆప్యాయత, సహకారమేనని ఆయన చేసిన సేవ ద్వారా స్పష్టమవుతోంది. రాజీవ్ నగర్ కాలనీలో హిందూ, ముస్లిం సోదరులు కలిసిమెలిసి ఉండే వాతావరణానికి ఈ కార్యక్రమం మరింత బలం చేకూర్చిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.రూ. 50 వేల విలువైన విగ్రహం అందజేతవినాయక చవితి ఉత్సవాల కోసం సుమారు రూ. 50 వేల విలువైన వినాయక విగ్రహాన్ని స్వయంగా అందజేయడం పట్ల కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆర్థికంగా సహాయం చేయడం మాత్రమే కాకుండా, ఇతర మతాల పండుగలను కూడా గౌరవిస్తూ ముందుకు రావడం గొప్ప మనసుకు నిదర్శనమని పలువురు పేర్కొన్నారు. ఐక్యతకు చక్కటి సందేశంపీలేరు రాజీవ్ నగర్ కాలనీలో జరిగిన ఈ కార్యక్రమం కేవలం ఒక విగ్రహాన్ని అందజేసిన కార్యక్రమంగా కాకుండా, సమాజానికి ఐక్యత, సోదరభావం, మతసామరస్యం, మానవత్వం వంటి విలువలను గుర్తుచేసే సందర్భంగా నిలిచింది. ఒకరి పండుగను మరొకరు గౌరవించుకోవడం ద్వారా సమాజంలో పరస్పర విశ్వాసం మరింత బలపడుతుందని స్థానికులు అన్నారు."మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే.. పండుగలు వేరైనా ఆనందం అందరిదీ" అనే సందేశాన్ని షేక్ హుస్సేన్ భాష తన సేవా కార్యక్రమం ద్వారా చాటిచెప్పారని కాలనీ వాసులు కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మతసామరస్యాన్ని మరింత పెంపొందించడంతో పాటు యువతకు కూడా స్ఫూర్తిగా నిలుస్తాయని వారు పే పలువురు అభిప్రాయపడుతున్నారు.



# బొమ్మనచెరువు పోలింగ్ కేంద్రాలపై పునరాలోచించాలి

## - ప్రజల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకోవాలి

## - నిసార్ అహ్మద్ ఆధ్వర్యంలో జెసికి వినతి

మదనపల్లె (ప్రజా సీమ) :

మండలంలోని బొమ్మనచెరువు గ్రామానికి సంబంధించిన 10 పోలింగ్ కేంద్రాలను బొమ్మనచెరువులోని ఒకే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేయడంపై స్థానిక ప్రజలు వ్యక్తం చేస్తున్న ఆందోళనలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సమన్వయకర్త ఎస్.నిసార్ అహ్మద్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ్ శర్మ దృష్టికి తీసుకెళ్లారు.ఈ మేరకు మదనపల్లె కలెక్టర్ కార్యాలయంలో జెసిని కలిసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ బొమ్మనచెరువు ప్రభుత్వ పాఠశాలలో ఒకేసారి 10 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల ఎన్నికల రోజున ఓటర్లకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని,సదరు పాఠశాలకు ఒకే చిన్న ప్రవేశ ద్వారం ఉండటం,అది కూడా ప్రధాన రహదారికి ఆనుకుని ఉండటంతో,10 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓటర్లు ఒకేసారి పెద్ద సంఖ్యలో తరలివస్తే ట్రాఫిక్ సమస్యలు,వాహనాల రాకపోకలకు అంతరాయం,ప్రజల తొక్కిసలాట వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ,ముఖ్యంగా వృద్ధులు,మహిళలు,దివ్యాంగులు మరియు ఇతర ఓటర్లు ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతుందని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.అదేవిధంగా బొమ్మనచెరువుకు సమీపంలోని పలు గ్రామాల ప్రజలకు మందబండ గ్రామం మరింత అనుకూలమైన ప్రదేశంగా ఉంటుందని వివరించారు.అక్కడ ఇప్పటికే అదనపు పాఠశాల భవనం,స్వర్ణ గ్రామం భవనం (గ్రామ సచివాలయం),రైతు భరోసా కేంద్రం వంటి ప్రభుత్వ భవనాలు అందుబాటులో ఉన్నాయని నిసార్ అహ్మద్ చెప్పారు.అనంతరం మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కూడా మందబండలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినందున,అక్కడ 5 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని,అందువల్ల బొమ్మనచెరువు ప్రభుత్వ పాఠశాలలో 5 పోలింగ్ కేంద్రాలను కొనసాగించి,మిగిలిన 5 పోలింగ్ కేంద్రాలను మందబండ గ్రామంలో ఏర్పాటు చేయాలని ఆయన జేసిని కోరారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ్ శర్మ సమస్యను సానుకూలంగా పరిశీలిస్తామని,ప్రజలకు కలిగే ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుంటామని స్పందించినట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.ప్రజలకు ఓటు హక్కు వినియోగించుకోవడంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా,పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో ప్రజల సౌకర్యం,భద్రత,రవాణా పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోరింది.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు యూనస్,గ్రానైట్ మహేశ్,నవాజ్ అలీ ఖాన్,సాధిక్,షేక్ జబి,యాసిన్, బొమ్మనచెరువు గ్రామస్తులు, ఎంపిటీసి కదిరిపతి,రమణ,ఎల్లుట్ల గణేష్,పి.అమర తదితరులు పాల్గొన్నారు.



# సృజనాత్మకతకు వేదికగా ఇంజనీర్స్ దినోత్సవం.. దళవాయిపల్లి విద్యార్థుల వినూత్న ప్రదర్శన

పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:

తిరుపతి జిల్లా పుల్లంపేట మండలం దళవాయిపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో భారతరత్న, ప్రముఖ ఇంజనీర్, జలవనరుల శిల్పి సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజనీర్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన దేశ నిర్మాణానికి, జలవనరుల అభివృద్ధికి అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు రమణ మాట్లాడుతూ ఇంజనీరింగ్ ప్రాధాన్యత, శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విశ్వేశ్వరయ్య గారి క్రమశిక్షణ, అంకితభావం, దేశసేవ ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులుగా ఎదిగి దేశాభివృద్ధికి తమ వంతు సేవలు సూచించారు.కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని "దేశ అభివృద్ధికి ఇంజనీర్ల సేవలు ఎంతో కీలకం" అనే సందేశాన్ని చాటిచెప్పారు. ముఖ్య ఆకర్షణగా విద్యార్థులు పేపర్ కప్పులతో వినూత్నంగా రూపొందించిన వంతెన నమూనా అందరినీ ఆకట్టుకుంది.



# చిట్వేల్ టౌన్ సత్తెమ్మ వీధి శ్రీ వినాకమయ్య స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ,

## యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి రాజు కుంట నరసింహా



చిట్వేలి ప్రజా సీమ

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని చిట్వేల్ పట్టణం సత్యమ్మ వీధి నందు ఏర్పాటు చేసిన వినాకమయ్య స్వామివారి ప్రతిమను లిరైల్వే కోడూరు శాసనసభ్యులు శ్రీ అరవ శ్రీధర్ గారు, రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపి పార్టీ ఇంచార్జ్ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి గారి తనయుడు యువనేత శ్రీ ముక్కా సాయి వికాస్ రెడ్డి గారులిమరియు రాజు కుంట నరసింహ గారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.సత్యమ్మ వీధి యువత ఆహ్వానం మేరకు వినాయక చవితి శుభ సందర్భంగా సత్యమ్మ వీధి కి విచ్చేసిన నాయకులకు స్థానికులు, ఉత్సవ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారికి పూజలు నిర్వహించి, విఘ్నేశ్వరుని దివ్య ఆశీస్సులతో రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న వినాయక చవితి వేడుకలు ప్రజల్లో ఆధ్యాత్మికతను, ఐక్యతా భావాన్ని మరింత పెంపొందించాలని, శ్రీ వినాకమయ్య స్వామివారి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించారు. కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు, స్థానిక ప్రజలు, భక్తులు, యువత, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భారతదేశ ఖ్యాతిని చాటిన గొప్ప ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య

## - అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శిరీష బండపల్లి స్పష్టం

## - మిట్స్ యూనివర్శిటీలో ఘనంగా ఇంజనీర్స్ డే






**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె సమీపంలోని మిట్స్ (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు సివిల్ ఇంజనీరింగ్ విభాగం వారు అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ (ఏఎస్ సిఈ) వారి ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శిరీష బండపల్లి,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్,పలమనేరు మున్సిపాలిటీ పాల్గొన్నారు.ముందుగా ముఖ్య అతిథిలు,వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్,డీన్-స్కూల్ అఫ్ కంప్యూటింగ్ డాక్టర్ చంద్ర ప్రకాష్ గుప్తా,చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ సనత్ హెగ్డే మరియు తదితరులు మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా శిరీష బండపల్లి మాట్లాడుతూ భారత్‌లో అత్యంత గొప్ప ఇంజనీర్ అయిన భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి రోజైన సెప్టెంబరు 15 ని దేశవ్యాప్తంగా ఇంజినీర్స్ డేగా జరుపు కోవడం గర్వకారణమన్నారు .ఇంజినీరింగ్ ప్రతిభతో అసాధారణ విజయం సాధించిన వారిలో భారత జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ మన మోక్ష గుండం విశ్వేశ్వరయ్య అని,ఇంజినీర్‌గా మన దేశ ఖ్యాతిని నలుదిశలా చాటారన్నారు.ఇంజనీరింగ్ రంగంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించి, ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణాలను ఆవిష్కరించారన్నారు.సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు కేవలం ఉద్యోగం పొందడమే లక్ష్యంగా కాకుండా,తమ సాంకేతిక పరిజ్ఞానంతో సమాజంలోని సమస్యలకు సానుకూల మార్పు తీసుకురావడంపై దృష్టి సారించాలన్నారు.పర్యావరణ ఇంజినీరింగ్ ద్వారా వ్యర్థాలను సంపదగా మార్చే మారా ్గలను అన్వేషించవచ్చని,ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజనీరింగ్ ద్వారా ట్రాఫిక్ సమస్యలకు మెరుగైన పరిష్కారాలను అందించవచ్చునన్నారు.అర్బన్ ప్లానింగ్ ద్వారా పార్కులు,రహదారులు,నీటి వనరులు,ఇతర ప్రజా సౌకర్యాలను సమర్థవంతంగా ప్రణాళిక చేసి మెరుగైన నగరాలను అభివృద్ధి చేయడంలో సివిల్ ఇంజినీర్ల పాత్ర ముఖ్యమైనదన్నారు .ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,ఆధునిక సాంకేతికతలు అభివృద్ధి చెందుతున్నప్పటికీ నిర్మాణాల భద్రత,స్థిరత్వం,నిర్మాణ సామర్థ్యం,స్ట్రక్చరల్ స్ట్రెంగ్త్ వంటి కీలక అంశాల్లో సివిల్ ఇంజినీర్ల నైపుణ్యం ఎప్పటికీ అవసరమేనన్నారు. సివిల్ ఇంజినీరింగ్‌లో కోర్ రంగాలతోపాటు ప్రభుత్వ ఉద్యోగాలు,రైల్వేలు,కేంద్ర ప్రభుత్వ సంస్థలు,మున్సిపల్ పరిపాలన,నీటి వనరులు,రవాణా,పట్టణ ప్రణాళిక, పర్యావరణం,రక్షణ రంగం,పరిశ్రమలు,పరిశోధన,ఉన్నత విద్య వంటి విభిన్న రంగాల్లో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు.అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుని వినూత్న ఆలోచనలను ఆచరణలోకి తీసుకురావడం ద్వారా సివిల్ ఇంజినీర్లు సమాజ అభివృద్ధికి గణనీయమైన సేవలు అందించగలరని,విద్యార్థులు ఏ ఉద్యోగం వస్తుందనే ఆలోచనకు బదులుగా సమాజంలో నేను ఎలాంటి మార్పు తీసుకురాగలననే దృక్పథంతో తమ కెరీర్‌ను నిర్మించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్,సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ విజయకుమార్ నటేశన్,కో-ఆర్డినేటర్ డాక్టర్ సుధీర్ కుమార్ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గుర్రంకొండలో ఈనెల 26 నుండి ఉరుసు మహోత్సవం

## - అంజుమన్ తరఖీ ఉర్దూ అధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా వెల్లడి

## - ఉరుసు కమిటీచే కరపత్రాలు ఆవిష్కరణ

**గుర్రంకొండ (ప్రజా సీమ) :**

హజ్రత్ ఖ్వాజా స్యయద్ షా రహమతుల్లాహ్ కంచి బియాబాని ఔలియా ఉరుసు మహోత్సవం కరపత్రాలను అన్నమయ్య జిల్లా,పీలేరు నియోజకవర్గం,గుర్రంకొండలో విడుదల చేశామని డాక్టర్ ఖ్వాజా సయ్యద్ షాహ్ కమాలుద్దీన్ హుసైని అల్ ఖాదరి షహ్ మీరి మాహిర్ జమాలి (డా ఎస్.కె బాషా) పేర్కొన్నారు.ఇందులో భాగంగా ఈనెల 26వ తేదీ శనివారం గంధము,27వ తేది ఆదివారం ఉరుసు జరుగుతుందని తెలిపారు.అలాగే 24వ కవి సమ్మేళనం (ముషాయిరా) ఈ నెల 26వ తేదీ శనివారం రాత్రి 9 జరుగుతుందని పేర్కొన్నారు.ఈ అఖిల భారత కవి సమ్మేళనానికి ఆంధ్రప్రదేశ్,కర్ణాటక మహారాష్ట్ర,గుజరాత్,తమిళనాడు రాష్ట్రాలకు చెందిన కవులు పాల్గొంటారని స్పష్టం చేశారు.ముఖ్య అతిథులుగా హజ్రత్ ఖ్వాజా సయ్యద్ షా హుసేని బాషా కడప,తిరుపతి ముస్లిం ఐక్య వేదిక ప్రెసిడెంట్ హజ్రత్ సయ్యద్ జాఫర్ పులి,మదనపల్లె హెల్త్ అండ్ స్మైల్స్ సూపర్ స్పెషాలిటి డెంటల్ హాస్పిటల్ డాక్టర్ యస్.యస్.హెచ్ అప్సర్ షరీఫ్ ఇతర ప్రముఖులు హాజరు కానున్నారని చెప్పారు.అలాగే 27వ తేది ఆదివారం రాత్రి 9 గంటలకు బయాన్ జరుగుతుందన్నారు. కావున ఉరుసు ఉత్సవాలను జయప్రదం చేయాలని గుర్రంకొండ ఉర్స్ కమిటీ తరపున పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంజుమన్ తరఖీ ఉర్దూ అధ్యక్షులుడాక్టర్ యస్ కె.బాషా,జాయింట్ సెక్రెటరీ సయ్యద్ సమీరుద్దీన్,కమిటీ సభ్యులు యమ్.డి.ముక్తియార్,జావీద్,ఆజమత్,చాంద్ బాషాలు పాల్గొన్నారు.



# కురవంకలో కన్నుల పండుగలా వినాయక చవితి వేడుకలు

## - ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మండలంలోని కురవంక పంచాయతీలో వినాయక చవితి వేడుకలు వైభవంగా జరిగాయి.ఈ వేడుకలకు మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి,చార్టెడ్ అకౌంటెంట్ పసుపులేటి శశి కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఉత్సవ కమిటీ వీరికి ఘనస్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ కురవంకలో ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది వినాయక చవితి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారని ఉత్సవ కమిటీని అభినందించారు. భారతీయ సంస్కృతి,సంప్రదాయాలకు పర్వదినాలు నిదర్శనమన్నారు.ప్రజలు ఆధ్యాత్మికత,భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.స్వామివారి కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని,వ్యాపార రంగం అభివృద్ధి సాధించాలని తద్వారా ప్రతి ఇంట ఆనందం వెల్లివిరయాలని ఆకాంక్షించారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో బోయపాటి మురళీ నాయుడు,మాజీ వార్డు మెంబర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు

## - పాల్గొన్న తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు హర్షం

## - హాజరైన టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ





**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణ పరిధిలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా వివిధ వినాయక మండపాలను తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు సందర్శించి,ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అదేవిధంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి హాజరయ్యారు.వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ,స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం నిర్వాహకులు,భక్తులతో కలిసి వేడుకల్లో పాల్గొని సందడి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలు,శాంతి, ఐశ్వర్యాలు ప్రసాదించాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు.ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పండుగ,నిమజ్జనం వేడుకలు జరుపు కోవాలని ఆకాంక్షించారు.అదేవిధంగా హిందూ ముస్లింలు ఐకకమత్యంతో వినాయక చవితి ఉత్సవాలలో పాల్గొని మతసామరస్యాన్ని చాటిచెప్పడం శుభ పరిణామమన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ ఎల్లంపల్లి ప్రశాంత్,మార్పూరి వరుణ్,మార్పూరి గాంధీ,టీడీపీ మదనపల్లె పట్టణ అధ్యక్షులు నాదెళ్ల అరుణ్ చింటూ,లక్కీ టైల్స్ యజమాని నగేష్,రెండో వార్డ్ మధు,బండి అమర,తెలుగు యువత నాయకులు మహబూబ్ ఖాన్,ప్రభు గౌడ్,ప్రవీణ్,సన్నీ, వినయ్,చందు,శేఖర,బాబు నాయుడు మరియు కూటమి నాయకులు,స్థానికులు పాల్గొన్నారు.



# సమాజ శ్రేయస్సు కోసం మదనపల్లె ప్రెస్ క్లబ్ పనిచేయాలి

## - బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.వి రమణారెడ్డి ఆకాంక్ష

## - పార్టీ విధానాలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ప్రజాస్వామ్యానికి నాలుగవ మూల స్తంభంగా ఉన్న పత్రికా రంగం,పాత్రికేయులు కృషితోనే ప్రభుత్వం,పాలకుల దృష్టికి సమస్యలు వస్తాయని బిజెపి అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి,ఏపీ ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్,ఏపీ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీ మానేజ్మెంట్స్ అసోసియేషన్ సెక్రటరీ,గోల్డెన్ వ్యాలీ విద్యా సంస్థల చైర్మన్ ఎన్.వి రమణా రెడ్డి అన్నారు.మంగళవారం మదనపల్లి ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో బిజెపి పార్టీని అభివృద్ధి చేయడానికి పాత్రికేయులు సహకరించాలని కోరారు.ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడంలో పాత్రికేయుల చొరవ అభినందనీయమని పేర్కొన్నారు.అదేవిధంగా సమాజ శ్రేయస్సులో మదనపల్లి ప్రెస్ క్లబ్ ముందు వరుసలో నిలవాలని ఆకాంక్షించారు.పాత్రికేయలకు తమ సంపూర్ణ సహాయ,సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఇకపోతే భారతీయ జనతా పార్టీ విధానాలను జిల్లా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామన్నారు.అనంతరం మదనపల్లి ప్రెస్ క్లబ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఎన్.విరమణా రెడ్డిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.




# విజిబుల్ పోలీసింగ్‌తో పిఠాపురంలో పోలీసుల నిఘా





## ఉప్పాడ రోడ్, రైల్వే స్టేషన్, బస్టాండ్ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు

**పిఠాపురం:(ప్రజా సీమ )**

పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలకు భద్రతా భావన కల్పించడమే లక్ష్యంగా పిఠాపురం పోలీసులు విస్తృతంగా ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. పిఠాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్, టౌన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో పోలీసు, స్పెషల్ పార్టీ సిబ్బంది ఉప్పాడ రోడ్ సెంటర్, రైల్వే స్టేషన్, బస్టాండ్ తదితర రద్దీ ప్రాంతాల్లో కాలినడకన పర్యటించారు.

ఈ సందర్భంగా రైల్వే స్టేషన్, బస్టాండ్ ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. ప్రయాణికులు, ప్రజల భద్రతకు సంబంధించి కూడా అధికారులు పరిశీలనలు చేపట్టారు.అదేవిధంగా ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు. రద్దీ ప్రాంతాల్లో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడకుండా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు.పట్టణంలో విజిబుల్ పోలీసింగ్‌ను మరింత పెంచడం ద్వారా నేరాల నివారణ, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణతో పాటు ప్రజల్లో భద్రతా నమ్మకాన్ని పెంపొందించడమే లక్ష్యమని పోలీసు అధికారులు తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు

## విడుదలకి సిద్ధమైన 'మిస్సింగ్ మేఘన'.. వైభవంగా ప్రీ రిలీజ్ వేడుక



టాలీవుడ్ పరిశ్రమలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న వైవిధ్యభరితమైన చిత్రం "మిస్సింగ్ మేఘన". ఫస్ట్ కాపి మూవీస్ మరియు కేడి అండ్ కో బ్యానర్లపై పంచమర్తి నరేష్ బాబు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి వాచస్పతి దర్శకత్వం వహించారు. రామ్ కార్తీక్, అమ్ము అభిరామి, వైదిక సెంజాలియా, అంకిత్ కొయ్య తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా సెప్టెంబర్ 18న గ్రాండ్ గా థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ తాజాగా ప్రీ రిలీజ్ వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించింది. ప్రముఖ నిర్మాత దామోదర్ ప్రసాద్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలో సినిమాకు సంబంధించిన విశేషాలను చిత్ర బృందం ఎంతో ఉత్సాహంగా పంచుకుంది. ముందుగా తంత్ర చిత్ర దర్శకుడు శ్రీనివాస్ గోపిశెట్టి మాట్లాడుతూ, తన స్నేహితుడైన వాసు (వాచస్పతి) దర్శకత్వంలో నరేష్ బాబు నిర్మాతగా వస్తున్న ఈ చిత్రం ఘనవిజయం సాధించి అందరికీ మంచి పేరు తెచ్చిపెట్టాలని ఆకాంక్షించారు. నటుడు ధనుష్ రఘుముద్రి మాట్లాడుతూ, ఫస్ట్ కాపీస్ బ్యానరే తనకు గుర్తింపునిచ్చిందని, అదే బ్యానర్ నుంచి వస్తున్న ఈ సినిమాను ప్రేక్షకులందరూ సెప్టెంబర్ 18న థియేటర్లలో తిలకించి విజయవంతం చేయాలని కోరారు.సింగర్ సాకేత్ మాట్లాడుతూ, ఈ చిత్రంలోని పాటలు మరియు విజువల్స్ అద్భుతంగా వచ్చాయని, సినిమాకు సపోర్ట్ చేస్తున్న పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రముఖ నటుడు గోపరాజు రమణ మాట్లాడుతూ, దర్శకుడు వాచస్పతి ఒక మంచి కుటుంబ కథను అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే జోనర్స్ తో ఎంతో ఆసక్తికరమైన మలుపులతో తెరకెక్కించారని ప్రశంసించారు. సంగీత దర్శకుడు ఆర్.ఆర్. ధృవన్ మాట్లాడుతూ, ఈ చిత్రానికి పనిచేయడం ఒక చక్కని అనుభూతినిచ్చిందని, బెక్కం వేణుగోపాల్ సహకారంతో మంచి పాటలు అందించడం జరిగిందని తెలిపారు.ప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ, ఈ సినిమాను తాను చూశానని, చాలా ఇంట్రెస్టింగ్ గా ఉండటంతో తాను కూడా సపోర్ట్ చేయడానికి ముందుకు వచ్చానని చెప్పారు. అంకిత్, రామ్ కార్తీక్ ల నటన ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని ఆయన కొనియాడారు. దర్శకుడు వాచస్పతి మాట్లాడుతూ, కథే ఈ చిత్ర విజలానికి ప్రధాన బలమని, టీమ్ అందరి సపోర్ట్ తో ఈ సినిమాను అద్భుతమైన ప్రమోషన్స్ తో ప్రేక్షకుల ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు.హీరో రామ్ కార్తీక్ మాట్లాడుతూ, తన తొలి చిత్రం నుంచి తనకు మద్దతుగా నిలుస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రంలో సంగీతం, పాటలు ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తాయని, బెక్కం వేణుగోపాల్ మరియు ముఖ్య అతిథి దామోదర్ ప్రసాద్ అందించిన ప్రోత్సాహం ఎప్పటికీ మరువలేనని పేర్కొన్నారు. నటుడు అంకిత్ కొయ్య మాట్లాడుతూ, సుదీర్ఘ విరామం తర్వాత మీడియా ముందుకు రావడం సంతోషంగా ఉందని, మీడియా సహాయసహకారాలతో ఈ సినిమా బిగ్గెస్ట్ హిట్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ నిర్మాత దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ, హీరో రామ్ కార్తీక్ పై ఉన్న నమ్మకంతోనే తాను ఈ వేడుకకు వచ్చానని తెలిపారు. ఒక నిర్మాతకు సినిమా విడుదల వరకు కాన్ఫిడెన్స్ చాలా అవసరమని, సినిమా అంటే కేవలం డబ్బు మాత్రమే కాదని కొందరి జీవితాలని ఆయన అన్నారు. చిన్న సినిమాలను ప్రేక్షకులు, మీడియా ఎప్పుడూ ఆదరించాలని, సెప్టెంబర్ 18న వస్తున్న ఈ కంటెంట్ రిచ్ మూవీ కచ్చితంగా విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ చిత్రంలో రామ్ కార్తీక్, అమ్ము అభిరామి, వైదిక సెంజాలియా, అంకిత్ కొయ్య, గోపరాజు రమణ, వెంప కాశి, కౌశిక్, మహిపాల్, రుచిత, నళిని, శ్రీనివాస్, అజీమ్, పండు తదితరులు నటించారు. సాంకేతిక వర్గం విషయానికి వస్తే.. నిర్మాతగా పంచమర్తి నరేష్ బాబు, సహ నిర్మాతగా దివెళా శ్రీనివాస్ రావ్, దర్శకత్వం వాచస్పతి, కథ ట స్క్రీన్‌ప్లే వనరాజ్, సంభాషణలు వెంకట్ బద్దిగం, సంగీతం ఆర్.ఆర్.ధృవన్, ఛాయాగ్రహణం శామ్. కె. నాయుడు, ఎడిటింగ్ బసవా వ్యవహరించారు. సెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి.

## బాక్సాఫీస్ వద్ద 'మండాడి' మేనియా.. 5 రోజుల్లో రూ.65 కోట్లు.. ఓటీటీ డీల్‌తో నిర్మాతకు జాక్‌పాట్

తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో విడుదలైన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'మండాడి'బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. సుహాస్, సూరి ప్రధాన పాత్రల్లో టాలెంటెడ్ డైరెక్టర్ మతిమారన్ పుగళేంది తెరకెక్కించిన ఈ చిత్రం, విడుదలై కేవలం ఐదు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.65 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి ట్రేడ్ వర్గాలను విస్మయానికి గురిచేసింది. బోట్ రేసింగ్ నేపథ్యంతో సాగే వినూత్న కథాంశం, అద్భుతమైన యాక్షన్ ఘట్టాలు ప్రేక్షకులను థియేటర్లకు క్యూ కట్టేలా చేస్తున్నాయి.అయితే ఈ సినిమా కమర్షియల్ విజయంతో పాటు, దీని డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌కు సంబంధించిన న్యూస్ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. రూ.45 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ డిజిటల్ హక్కులను సొంతం చేసుకుంది. అయితే, ఈ డీల్ వెనుక ఒక ఆసక్తికరమైన బాక్సాఫీస్ లింక్ ఒప్పందం ఉన్నట్లు తెలుస్తోంది. మొదట నిర్మాత ఎల్రెడ్ కుమార్ రూ.25 కోట్లు డిమాండ్ చేయగా, నెట్‌ఫ్లిక్స్ రూ.15 కోట్లు మాత్రమే ఇవ్వడానికి ముందుకొచ్చింది.దీంతో ఇరువర్గాల మధ్య ఒక వినూత్న షరతుతో కూడిన ఒప్పందం కుదిరింది. సినిమా వసూళ్ల ఆధారంగా పారితోషికం పెరిగేలా ప్లాన్ చేశారు. బాక్సాఫీస్ వద్ద సినిమా రూ.50 కోట్లు దాటితే రూ.30 కోట్లు, అలాగే రూ.60 కోట్ల నుంచి రూ.80 కోట్ల మధ్య వసూలు చేస్తే ఏకంగా రూ.40 కోట్లు చెల్లించేలా ఒప్పందం కుదిరింది. ప్రస్తుతం ఈ చిత్రం ఐదు రోజుల్లోనే రూ.65 కోట్ల మార్క్‌ను అందుకోవడంతో, నెట్‌ఫ్లిక్స్ రూ.40 కోట్లు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పెట్టిన బడ్జెట్‌లో సగానికి పైగా కేవలం ఓటీటీ హక్కుల ద్వారానే వెనక్కి వస్తుండటంతో నిర్మాతకు ఇది అసలు సిసలు జాక్‌పాట్ అని చెప్పవచ్చు. ఇదే జోరు కొనసాగితే 'మండాడి' త్వరలోనే వంద కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయంగా కనిపిస్తోంది.




## అక్టోబర్ 2న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానున్న 'అనకాపల్లి' చిత్రం




భవ్య శ్రీ మూవీ మేకర్స్ మరియు నక్కిన నెరేటివ్స్ పతాకాలపై అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న రా అండ్ రస్టిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'అనకాపల్లి' సినిమా విడుదలకు సర్వం సిద్ధమైంది. అక్టోబర్ 2వ తేదీన ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రంలో నటుడిగా, నిర్మాతగా ప్రముఖ దర్శకుడు త్రినాథరావు నక్కిన మరియు కాండ్రేగుల నాయుడు కీలక పాత్రలు పోషిస్తూ నిర్మాణ బాధ్యతలు కూడా నిర్మించారు. విక్రమ్ సహిదేవ్, సంధ్యా వశిష్ట, తారక్ పొన్నప్ప ప్రధాన తారాగణంగా నటిస్తున్న ఈ సినిమాకు ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహించారు. కాండ్రేగుల కుమార్ రాజా కో-ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తూ, కథ మరియు స్క్రీన్‌ప్లే రూపకల్పనలో తన వంతు సహకారం అందించారు.ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్, ట్రైలర్ మరియు పాటలు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను రాబట్టి సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేశాయి. ముఖ్యంగా, కొద్ది రోజుల క్రితం అనకాపల్లి స్థానిక ప్రజల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ప్రీమియర్ షోకు విశేషమైన స్పందన లభించింది. సినిమా చూసిన స్థానిక ప్రజలు చిత్ర యూనిట్‌కు బ్రహ్మరథం పట్టడంతో మేకర్స్‌లో జోష్ మరింత పెరిగింది. ఈ క్రమంలోనే వినాయక చవితి పండుగను పురస్కరించుకుని విడుదల చేసిన సరికొత్త రిలీజ్ డేట్ పోస్టర్ సినిమాపై క్యూరిసిటీని రెట్టింపు చేసింది. కేవలం తెలుగులోనే కాకుండా, తమిళ భాషలోనూ ఈ సినిమాను ఒకేసారి భారీ ఎత్తున విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలైన మైత్రి మూవీ డిస్ట్రిబ్యూషన్ ఎల్‌ఎల్‌పి మరియు పూర్వి డిస్ట్రిబ్యూషన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని థియేటర్లలోకి తీసుకువస్తున్నాయి. టెక్నికల్ పరంగా కూడా ఈ సినిమా అత్యున్నత ప్రమాణాలతో తెరకెక్కింది. మాయా.వి సినిమాటోగ్రఫీ అందించగా, శ్రీకృష్ణ అట్టలూరి ఎడిటర్‌గా వ్యవహరించారు. విజయవంతమైన డైరెక్టర్ త్రినాధరావు నక్కిన అందించిన కథ, స్క్రీన్‌ప్లే ఈ సినిమాకి ప్రధాన బలంగా నిలవనుండగా, ఉదయ్ భాగవతుల అందించిన మాటలు ప్రత్యేక ఆకర్షణగా మారనున్నాయి. దేవ్ జండ్ సంగీతం సమకూరుస్తుండగా, అనంత శ్రీరామ్, కెకె, గణేష్ సలాది, రాంబాబు గోశాల, తేజ గొర్లె వంటి ప్రముఖులు సాహిత్యమందించారు. శేఖర్ విజె, యష్ మాస్టర్, జిత్తు మాస్టర్ కొరియోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించారు.ఈ చిత్రంలో విక్రమ్ సహిదేవ్, సంధ్యా వశిష్ట, తారక్ పొన్నప్పలతో పాటు త్రినాధ రావు నక్కిన, ఇంద్రజ అబ్బుర్, మహబూబ్ బాషా, శ్రీనివాస్ వడ్లమాని, కాండ్రేగుల నాయుడు, నందిని రాయ్, సంగీత క్రిష్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. భవ్య శ్రీ మూవీ మేకర్స్, నక్కిన నెరేటివ్స్ బ్యానర్లపై కాండ్రేగుల నాయుడు, త్రినాథరావు నక్కిన సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా సెట్రామరాజు మల్లెల, ప్రొడక్షన్ డిజైనర్‌గా రఘు కులకర్ణి వ్యవహరించారు. పీఆర్‌ఓగా సాయి సతీష్ మరియు మార్కెటింగ్‌గా స్టార్ సర్కిల్ వ్యవహరిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 2న బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి.

## అమెజాన్ ప్రైమ్‌లో దూసుకుపోతున్న 'హుషార్ పిట్టలు'.. ఓటీటీలోనూ అంచనాలకు మించి రెస్పాన్స్

సినిమా పరిశ్రమలో చిన్న చిత్రంగా విడుదలై, బాక్సాఫీస్ వద్ద భారీ ప్రభంజనం సృష్టించిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'హుషార్ పిట్టలు'. ఇప్పుడు ఈ సినిమా డిజిటల్ రంగంలోనూ అదే జోరును కొనసాగిస్తోంది. థియేటర్లలో ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుని బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న ఈ చిత్రం, ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో అధికారికంగా స్ట్రీమింగ్ ప్రారంభించుకుంది. థియేటర్లలో ఈ సినిమాను చూడలేకపోయిన సినీ ప్రియులు, ప్రస్తుతం ఓటీటీలో చూసేందుకు అమితాసక్తి కనబరుస్తున్నారు.కేవలం యూత్‌ను మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రేక్షకులను, కుటుంబాలను ఆకట్టుకునేలా అద్భుతమైన భావోద్వేగాలు, వినోదాత్మక అంశాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. అన్ను మరియు వాసవి గణేషన్ జంటగా నటించిన ఈ సినిమాలో ప్రతి ఒక్కరూ రిలేట్ చేసుకునేలా రియలిస్టిక్ సన్నివేశాలు ఉంటాయని చిత్ర యూనిట్ తెలిపింది. రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించగా, పద్మ అమ్మ మరియు బీవీజీ స్టూడియోస్ సహకారంతో ఇది ప్రేక్షకుల ముందుకు వచ్చింది. వినూత్న కథాకథనాలతో ఈ చిత్రానికి బిక్షు దర్శకత్వం వహించగా, సురేష్ ఏషియన్ ఫిలింస్ సంస్థ దీనిని థియేటర్లలో ఘనంగా విడుదల చేసింది.థియేటర్లలో ప్రేక్షకులే స్వయంగా ప్రచారకర్తలుగా మారి ఈ సినిమాను పెద్ద హిట్ చేశారని, ఇప్పుడు అమెజాన్ ప్రైమ్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆడియన్స్‌కు ఈ చిత్రం మరింత చేరువవుతోందని చిత్ర నిర్మాత ఆశాభావం వ్యక్తం చేశారు. వీకెండ్‌లో మంచి టైమ్ పాస్ కోసం చూస్తున్న మూవీ లవర్స్‌కు 'హుషార్ పిట్టలు' ఒక చక్కటి ఎంపిక అని చెప్పవచ్చు.




## వినాయక చవితి కానుకగా 'ఫీల్ మై లవ్' స్పెషల్ పోస్టర్ విడుదల



వినాయక చవితి పండుగను పురస్కరించుకుని శ్రీ లక్ష్మీ జ్యోతి క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత ఏ.ఎన్. బాలాజీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న తాజా చిత్రం 'ఫీల్ మై లవ్' నుంచి మేకర్స్ ఒక ప్రత్యేకమైన పోస్టర్‌ను విడుదల చేశారు. యువతను, కుటుంబ ప్రేక్షకులను ఒకేలా అలరించే రొమాంటిక్, కామెడీ, మరియు ఎమోషనల్ అంశాల సమాహారంగా తెరకెక్కుతున్న ఈ ఫీల్ గుడ్ చిత్రానికి హరి ప్రకాష్ ఎం దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి విడుదలైన టైటిల్ పోస్టర్ ప్రేక్షకులలో విపరీతమైన ఆసక్తిని రేకెత్తించగా, తాజాగా విడుదలైన ఈ వినాయక చవితి స్పెషల్ పోస్టర్ సినిమాపై అంచనాలను మరింత తారాస్థాయికి చేర్చింది. ఈ పోస్టర్‌లో చిత్రంలోని ప్రధాన తారాగణమంతా కనిపించడం విశేషం.ఈ చిత్రంలో ఆదిత్య భాస్కర్, ఐరా, అమ్ము అభిరామి ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, వారితో పాటు మధుసుదన్ రావు, రాజయ్యప్ప, నోబెల్ జేమ్స్, ప్రియాంక తదితరులు ఇతర ముఖ్యమైన పాత్రల్లో తమ అద్భుతమైన నటనతో అలరించనున్నారు. ఈ సినిమా షూటింగ్ విషయానికి వస్తే, కేవలం కథే కాకుండా విజువల్స్ పరంగా కూడా ప్రేక్షకులకు ఒక అద్భుతమైన దృశ్యకావ్యాన్ని అందించేందుకు దర్శకుడు పలు సుందరమైన ప్రదేశాలను ఎంచుకున్నారు. చెన్నై, పుదుచ్చేరి, మున్నార్ మరియు కొడైకెనాల్ వంటి అత్యంత సుందరమైన, ఆహ్లాదకరమైన లొకేషన్లలో ఈ సినిమాలోని కీలక సన్నివేశాలను అత్యంత రిచ్‌గా తెరకెక్కించారు. ఈ లొకేషన్లు మరియు కెమెరా వర్క్ సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తుంది.సినిమా ప్రమోషన్స్ మరియు ఆడియో రిలీజ్ విషయానికి వస్తే, మేకర్స్ భారీ ప్లానింగ్‌తో ముందుకు వెళ్తున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన ఆడియో గ్రాండ్ రిలీజ్ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఆ వెంటనే రెండు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలలో భారీ ఎత్తున ప్రమోషనల్ ఈవెంట్లను ప్లాన్ చేసి, ప్రేక్షకులను నేరుగా కలువనున్నారు. కేవలం ప్రాంతీయ చిత్రంగా కాకుండా, ఈ సినిమాను తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషలలో పాన్ ఇండియా స్థాయిలో అత్యంత భారీ వ్యయంతో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక విడుదల తేదీని (రెస్లీజ్ డేట్) చిత్ర బృందం త్వరలోనే ప్రకటించనుంది.భాషా కోర్సులు నేర్చుకోండిఈ చిత్రానికి టెక్నికల్ నిపుణుల సపోర్ట్ చాలా స్ట్రాంగ్ గా ఉంది. ఎం.ఎస్. సతీష్ ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని అందిస్తూ ప్రతి ఫ్రేమ్‌ను ఎంతో అందంగా మలుస్తున్నారు. రాజా రవివర్మ ఎస్ మరియు బాలసుబ్రహ్మణ్యన్ జి ద్వయం సంగీత దర్శకులుగా వ్యవహరిస్తూ అద్భుతమైన బాణీలను అందిస్తున్నారు. అలాగే ఎడిటర్ అజయ్ మనోజ్ తన కత్తెర పనితనంతో సినిమాను మరింత వేగంగా, ఆసక్తికరంగా మలుస్తున్నారు. పీఆర్వోగా సాయి సతీష్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. నటీనటుల వివరాలకు వస్తే ఆదిత్య భాస్కర్, ఐరా, అమ్ము అభిరామి, మధుసుదన్ రావు, రాజయ్యప్ప, నోబెల్ జేమ్స్, ప్రియాంక తదితరులు నటించగా, బ్యానర్ శ్రీ లక్ష్మీ జ్యోతి క్రియేషన్స్, నిర్మాత ఏ.ఎన్. బాలాజీ, దర్శకుడు హరి ప్రకాష్ ఎం అందించిన ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద అద్భుతాలు సృష్టించడానికి సిద్ధమవుతోంది.

## దేవిడ్ రెడ్డి' చిత్రంలో కమలారెడ్డిగా రమ్యకృష్ణ.. ఫస్ట్ లుక్ విడుదల

మంచు మనోజ్ హీరోగా వస్తున్న భారీ యాక్షన్ డ్రామా చిత్రం 'డేవిడ్ రెడ్డి'. ఈ చిత్రంలో ప్రముఖ నటి రమ్యకృష్ణ అత్యంత శక్తివంతమైన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో ఆమె కమలారెడ్డి అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపిం చనున్నారు. 'బాహుబలి' శివగామి తరహాలోనే మరోసారి రమ్యకృష్ణ కమలారెడ్డి పాత్రలో చాలా పవర్‌ఫుల్‌గా, ఫీర్స్‌గా కనిపించబోతున్నట్లు మేకర్స్ వెల్లడించారు.రమ్యకృష్ణ బర్త్‌డే సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. ఆమె పాత్ర సినిమాకే ఒక ప్రధాన హైలైట్‌గా నిలవనుంది. మంచు మనోజ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో మరియా రియాబోషాప్కా హీరోయిన్‌గా నటిస్తుండగా, సముద్రఖని, అభయ్ డియోల్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ సినిమా రూపొం దుకుంటోంది.



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma